



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును

భూమి ప్లాట్ నిర్వహణ - అమ్మకం, అద్దె, కొనుగోలు లేదా పెట్టుబడి కోసం నివాస ప్రాంతంలో భవన నిర్మాణం మరియు గృహ ఉపవిభాగానికి అందుబాటులో ఉన్న ఖాళీ పొడి నేల భూమి ప్లాట్‌తో రియల్ ఎస్టేట్ భావన.




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066


సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 160 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 03 మార్చి 2026 పేజీలు : 12 వెల : 2/-

## ప్రజా సంక్షేమం, రవాణా, భద్రతపై
# సీఎం ఆదేశాలు

**పెన్షన్ పంపిణీలో లోటుపాట్లు సరిదిద్దాలి - బస్టాండ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలి**

**ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు : సీఎం చంద్రబాబు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అలసత్వం సహించబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను హెచ్చరించారు. ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలని స్పష్టం చేశారు. అలాగే 'దీపం' పథకం కింద అందిస్తున్న ఉచిత వంటగ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారవాణాపై సమీక్ష సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు సాధారణంగా బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, కూర్చునే సదుపాయాలపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన క్షణం నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో మరుగుదొడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యంగా బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అవసరమైన రక్షణ చర్యలు ఏమిటో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీ ప్రాంతాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన మిగతా .. 2లో..

## సీఎం ఎక్స్‌అఫిషియో స్పెషల్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన
# విజయానంద్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 28న సిఎస్‌గా ఆయన పదవీ విరమణ చేయగా ప్రభుత్వం విజయానంద్‌ను ముఖ్యమంత్రివర్యుల ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో సోమవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం, టిటిడి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు విజయానంద్‌కు పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రవాసాంధ్రుల రక్షణకు
# తక్షణ చర్యలు తీసుకోవాలి

**చిక్కుకుపోయిన తెలుగు వారిని వెంటనే రప్పించాలి**

**కేంద్రంతో సమన్వయం చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి**

**కంట్రోల్ రూమ్, సహాయవాణి నంబర్లు ఏర్పాటు చేయాలి**

**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనిశ్చితి వాతావరణంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని మిగతా .. 2లో..

## శబరిమల అంశం అఫిడవిట్ దాఖలు చేయనున్న
# ట్రావెన్‌కోర్ బోర్డు



**విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ తీర్పును తిరిగి సమీక్షించాలని పలు రివ్యూపిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డ్ (టీడీబీ) మాత్రం మొదటి నుంచీ మహిళల ప్రవేశాన్ని (10 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు) వ్యతిరేకిస్తూ వస్తోంది. పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానంలో అఫిడవిట్ దాఖలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు కె.జయకుమార్ వెల్లడించారు. దీనిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. "శబరిమల మిగతా .. 2లో..

## విజయవాడలో ఘనంగా
# మహిళా భద్రత వారోత్సవాలు నిర్వహణ

**సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ**

**ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది**

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత చంద్రబాబుదే : హోం మంత్రి అనిత**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళా భద్రత వారోత్సవాల సందర్భంగా విజయవాడ సత్యనారాయణపురం సిగ్నల్ నుండి శివాజీ గేటు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ, మిగతా .. 2లో..

## సౌదీ.. బహ్రెయిన్ దేశాధినేతలకు
# ప్రధాని మోదీ ఫోన్



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ గల్ఫ్ దేశాధినేతలకు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫా, సౌదీ అరేబియా నేత మహ్మద్ సల్మాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా రెండు దేశాలపై దాడులను ఖండించారు. ఇరు దేశాల్లో భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. ఇజ్రాయెల్, అమెరికా జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ చీఫ్ ఆయతుల్లా ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ ప్రతిదాడులకు మిగతా .. 2లో..

# సాగునీటి భద్రతకు భరోసా

**వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుతో రైతులకు భారీ ఊరట**

**సీఎం చంద్రబాబు, మంత్రి రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు గొప్ప ఊరట కలిగించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దశలవారీగా మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 6,593, ఎస్పీడీసీఎల్ పరిధిలో 11,926, ఈపిడీసీఎల్ పరిధిలో 27,594 కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు తన విజ్ఞప్తికి వెంటనే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కనెక్షన్ల మంజూరుతో రైతులకు సాగునీటి భద్రత లభించి, పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఇప్పుడు మిగతా .. 2లో..

## అమెజాన్ డేటా సెంటర్లలో
# సమస్యలు..
## ఇరాన్ డ్రోన్ల దాడులే కారణమా?




**విశ్వం వాయిస్ న్యూస్ :** యూఏఈ, బహ్రెయిన్‌లో అమెజాన్ క్లౌడ్ యూనిట్ డేటా సెంటర్ల లో కనెక్టివిటీ సమస్యలు ఎదురయ్యాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ డ్రోన్ దాడుల వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అమెజాన్ డేటా సెంటర్లను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఈ విషయాన్ని అమెజాన్ ధ్రువీకరించలేదు. తొలుత యూఏఈలోని అమెజాన్ వెబ్ సర్వీస్ డేటా సెంటర్‌పై అనుమానాస్పద వస్తువు పడింది. దీంతో మంటలు తలెత్తాయని కంపెనీ వెల్లడించింది. ఆ మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ.. విద్యుత్ సరఫరా మిగతా .. 2లో..

## వారి బాగోతం బయటపెడుతున్నాననే..
# నాపై 'డీప్ ఫేక్' వీడియో కుట్రలు

**తప్పుడు ప్రచారం చేస్తే తీవ్రంగా స్పందిస్తా - 'ఏకసభ్య కమిషన్' నుంచి దృష్టి మరల్చేందుకు కుయుక్తులు**

**కరుణాకరరెడ్డి, వైవీ అక్రమాల చిట్టా నా దగ్గరుంది - తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడి మండిపాటు**



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐదేళ్లలో తిరుమల తిరుపతి దేవస్థానంలో (తితిదే) జరిగిన అవినీతి, అక్రమాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్నాననే అక్కసుతోనే తనపై సోషల్ మీడియాలో నీచమైన మార్ఫింగ్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు మిగతా .. 2లో..

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని
# క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

**ఏపీ ఎన్నార్టీ కో-ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇజ్రాయిల్ – ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, గల్ఫ్ దేశాలలో నెలకొన్న, పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సంబంధిత మిగతా .. 2లో..

## రాజధానిలో నిర్మాణ పనుల ఆలస్యంపై
# మంత్రి నారాయణ ఆగ్రహం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని ప్రాంతంలోని నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారులు, గ్రూప్-డి క్వార్టర్స్‌తో పాటు వివిధ నిర్మాణాల పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్ట్ సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగినవిధంగా నిర్మాణ సంస్థలు పని చేయాలన్నారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. షాపూర్ జీ పల్లోంజీ కన్‌స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని ఆదేశించారు. అనంతరం మిగతా .. 2లో..

# ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్ధమే
## రాహుల్ గాంధీ



**వికారాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** అనంతగిరి హిల్స్‌లో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ ముగింపు సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. రాహుల్ ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నానమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ ప్రధానులు అయ్యారని, కాబట్టి ఆయనకు ప్రధాని పదవిపై వ్యామోహం లేదని అన్నారు. కానీ, ఇవాళ దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో రాహుల్ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. దేశం కోసమైనా ప్రధాని కావాల్సిందేనని, తాను ముఖ్యమంత్రిగా అడగడం లేదని, ఓ కాంగ్రెస్ కార్యకర్తగా కోరుకుంటున్నానని అన్నారు. ఆయన ప్రధాని పదవి చేపట్టేలా కృషి చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. రేవంత్ అభ్యర్థనపై స్పందించిన రాహుల్ గాంధీ.. మోదీపై యుద్ధానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## కర్ణాటకలో ఎర్రచందనం
# టాస్క్‌ఫోర్స్ దాడులు..

**రూ.5 కోట్ల విలువైన దుంగలు స్వాధీనం**



**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో వ్యూహాత్మక దాడులు నిర్వహించి రూ.5 కోట్ల విలువైన దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు ఏపీ టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. అలిపిరిలోని కార్యాలయంలో సోమవారం ఎస్పీలు శ్రీనివాస్, కులశేఖర్, డీఎస్పీలు శ్రీనివాసులు, ఎండీ షరీఫ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పక్కా సమాచారంతో ఆదివారం హసన్ జిల్లా సిద్ధాపురం పరిధిలోని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

శబరిమల అంశం అఫిడవిట్ దాఖలు చేయనున్న

## ట్రావెన్‌కోర్ బోర్డు

ఆలయ సంప్రదాయాలు, పరిరక్షణ కోసమే ట్రావెన్‌కోర్ బోర్డు ఏర్పాటైంది. మహిళల ప్రవేశం విషయంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగించాలని బోర్డు సమావేశంలో నిర్ణయించాం. ఇందులో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. ఆలయ సంరక్షణే టీడీబీ లక్ష్యం. అందుకే అఫిడవిట్‌ను దాఖలు చేయాలని టీడీబీ నిర్ణయించింది" అని కె.జయకుమార్ తెలిపారు. మార్చి 14లోగా అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు 2018లో శబరిమలకు అన్ని వయసుల మహిళల ప్రవేశానికి అనుమతినిచ్చింది. అప్పటి నుంచి ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రస్తుతం ఇవన్నీ సుప్రీం కోర్టు వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సహా ఆయా వ్యాజ్యదారులు మార్చి 14లోగా తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## అమెజాన్ డేటా సెంటర్లలో సమస్యలు..

నిలిచిపోయింది. క్లౌడ్ సేవలకు కనెక్టివిటీ సమస్య ఎదురైంది. దీంతో కస్టమర్లు అమెజాన్ వెబ్ సర్వీస్‌కు చెందిన ప్రత్యామ్నాయ జోన్లను వినియోగించుకోవాలని కంపెనీ సూచించింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది. ఇది జరిగిన కొన్ని గంటలకే బహ్రెయిన్‌లోని అమెజాన్ డేటా సెంటర్‌లోనూ కనెక్టివిటీ సమస్యలు తలెత్తాయి. ఇందుకు గల కారణాన్ని కంపెనీ వెల్లడించనప్పటికీ.. సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. ఈ డేటా సెంటర్లపై ఇరాన్ డ్రోన్ దాడుల కారణంగానే ఈ సమస్యలు వచ్చినట్లు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇటీవల ఇరాన్‌పై దాడుల కోసం ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐని అమెరికా ఉపయోగించినట్లు కథనాలు వెలువడ్డాయి. అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిపి ఆంత్రోపిక్ అమెరికా సైన్యానికి సేవలు అందించినట్లు ఆ కథనాల సారాంశం. ఈ క్రమంలోనే అమెజాన్‌ను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రవాసాంధ్రుల రక్షణకు

## తక్షణ చర్యలు తీసుకోవాలి

సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతర సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రవాసాంధ్రుల పరిస్థితిపై వారి కుటుంబ సభ్యులకు స్పష్టమైన సమాచారం అందేలా రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. సహాయవాణి నంబర్లను అందుబాటులోకి తీసుకువచ్చి, ఎప్పటికప్పుడు సమాచారం అందించే వ్యవస్థను ఏర్పరచాలని పేర్కొన్నారు. అవసరమైతే ప్రత్యేక విమానాల ద్వారా వారిని సురక్షితంగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యత అని జగన్ స్పష్టం చేశారు. ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి, మానవతా దృక్పథంతో తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్న ప్రతి తెలుగు కుటుంబం భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు.

విజయవాడలో ఘనంగా

## మహిళా భద్రత వారోత్సవాలు నిర్వహణ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఐజి రాజకుమారి, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఎస్పీ సరిత, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో మహిళా భద్రతపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత 'శక్తి టీమ్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వం మహిళా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గినట్లు వెల్లడించారు. ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళ సాధికారత సాధిస్తే కుటుంబం మొత్తం సాధికారత సాధించినట్లేనని చెప్పారు. మహిళ భద్రత సమాజ భద్రతకు మూలస్తంభమని, మహిళా అభివృద్ధి దేశ అభివృద్ధికి కొలమానమని పేర్కొన్నారు. ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని, ఆడపిల్లలతో పాటు మగపిల్లలను కూడా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి ఆడపిల్లను తల్లి, సోదరి భావనతో గౌరవించాలని, మహిళల పట్ల గౌరవం ఇంటి నుంచే ప్రారంభమవ్వాలని అన్నారు. పిల్లలకు కోట్ల ఆస్తి కంటే సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, పరిష్కార శక్తి ఇవ్వడం ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. ఒక తల్లి ప్రసవ వేదనను మాటల్లో చెప్పలేమని, మహిళల శక్తి అపారమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్త్రీల పక్షపాతిగా ఉన్నారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆస్తుల్లో మహిళలకు సమాన వాటా తీసుకువచ్చినది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని గుర్తుచేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై 'సెక్సువల్ అఫెండర్ షీట్' ఓపెన్ చేసి, కఠిన నిఘా ఏర్పాటు చేస్తామని హోం మంత్రి స్పష్టం చేశారు. మహిళలను గౌరవిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

సౌదీ.. బహ్రెయిన్ దేశాధినేతలకు

## ప్రధాని మోదీ ఫోన్

పాల్పడుతోంది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడింది. ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి.

## సాగునీటి భద్రతకు భరోసా

ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చి పరిష్కరించడం రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, సాగునీటి వనరులను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం తీసుకునే ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే విధంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.

వారి బాగోతం బయటపెడుతున్నాననే..

## నాపై 'డీప్ ఫేక్' వీడియో కుట్రలు

తీసుకుంటానని హెచ్చరించారు. తిరుపతిలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సోషల్‌మీడియాలో నాపై వైరలవుతున్న వీడియో పూర్తిగా మార్ఫింగ్ చేసింది. అది 'డీప్ ఫేక్' వీడియో అని గూగుల్ కూడా నిర్ధారించింది. అందులో ఉన్న కుటుంబంతో మాకు 30 ఏళ్లుగా పరిచయం ఉంది. మా ఇంటికి వాళ్లు వస్తారు. వాళ్ల ఇంటికి మేం వెళతాం. 20-25 ఏళ్ల క్రితం నాటి ఫొటోలు తీసుకొచ్చి, వాటికి మ్యూజిక్ యాడ్ చేసి వల్గర్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అందులో అభ్యంతరకరమైన కంటెంట్ లేదు. నేను నిజాయతీగా, నిస్వార్థంగా స్వామివారికి సేవచేయడానికి వచ్చా. ఇలాంటి చీప్ పాలిటిక్స్‌కు భయపడే ప్రసక్తే లేదు' అని స్పష్టం చేశారు.

**'ఏకసభ్య కమిషన్' విచారణ నేపథ్యంలో..**

'తితిదేలో జరిగిన కల్తీ, బ్లాక్‌టికెట్ల దందా తదితర స్కామ్‌లన్నింటిపై 'ఏకసభ్య కమిషన్' విచారణ చేయబోతోంది. ఉదాహరణకు.. గత ప్రభుత్వంలో ఐదు భాషల్లో కోటి భగవద్గీత పుస్తకాలు ముద్రించామని రూ.50 కోట్లు ఖర్చు పెట్టారు. అందులో 32 లక్షల పుస్తకాలు ఇంకా గోదాముల్లోనే పడి ఉన్నాయి. ఈ స్కామ్‌లో గత ఛైర్మన్, ఆయన కుమారుడి పాత్ర ఉంది. ఇలాంటివన్నీ బయటకు వస్తున్నాయనే భయంతో, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్లాన్ ప్రకారం నాపై ఈ వీడియోను వదిలారు. సీఎం చంద్రబాబు నిలువరించడం వల్లే నేను ఆగాను. లేకపోతే ఈ పాటికి దొంగల బాగోతాలు మరో పది బయటపెట్టేవాడిని' అని ధ్వజమెత్తారు. 'కరుణాకరరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఏం చేశారో మొత్తం నా దగ్గర చిట్టా ఉంది. జనం మిమ్మల్ని తరిమి తరిమి కొడతారు' అని హెచ్చరించారు. తనపై దుష్ప్రచారం చేస్తూ.. వీడియోను సృష్టించినవారిపై, దాన్ని ఫార్వర్డ్ చేసినవారిపై మదనపల్లె, పుంగనూరుతో పాటు హైదరాబాద్‌లోనూ కేసులు నమోదైనట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో తితిదే బోర్డు సభ్యుడు నరేష్, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, ఉప మేయర్ మునికృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని

## క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం

శాఖ మంత్రిగా తాను ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు గాను, గల్ఫ్ దేశాలలో ఉన్న ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత మరియు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ, కో-ఆర్డినేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను క్రింది ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్ 0863-2340678, వాట్సాప్: 85000 27678 నెంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: helpline@apnrts.com లకు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు వెంటనే సంప్రదించి సహాయం పొందవలసిందిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

రాజధానిలో నిర్మాణ పనుల ఆలస్యంపై

## మంత్రి నారాయణ ఆగ్రహం

మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాజధానిపై వైకాపా నాయకులు చేసే విమర్శలు అర్థరహితమని అన్నారు. ఆ పార్టీ నేతలు చేసే ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉండి ఉంటే ఇప్పటికే అన్నీ అందుబాటులోకి వచ్చేవని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టామన్నారు. రానున్న మూడేళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలను అందుబాటులోకి తెస్తామన్నారు. రోడ్ల పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వర్షాకాలంలో నిర్మాణపనులకు ఇబ్బందిలేకుండా భూగర్భ పనులు ముందుగా పూర్తిచేస్తామని తెలిపారు.

## టాస్క్‌ఫోర్స్ దాడులు..

హరత్నాహల్లిలోని పాత కోళ్లఫారాల షెడ్లపై దాడులు నిర్వహించామని, ఈ క్రమంలో కొందరు పారిపోగా 8 మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. 8 టన్నుల బరువున్న 195 దుంగలు స్వాధీనం చేసుకుని, మూడు వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. పారిపోయిన వారిలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారున్నారని, వారిని త్వరలోనే అరెస్టు చేసి ప్రధాన సూత్రధారులపై పీడీ యాక్టు ప్రయోగిస్తామన్నారు. బయట రాష్ట్రాల్లో దాచిన ఎర్రచందనాన్ని మూడు నెలలుగా ఏపీకి రప్పిస్తున్నామని, ఇకపైనా పెద్దఎత్తున ఆపరేషన్‌లు కొనసాగుతాయని చెప్పారు.

## ప్రజా సంక్షేమం, రవాణా, భద్రతపై సీఎం ఆదేశాలు

అధికారులకే బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, అన్ని శాఖల పనితీరును మెరుగుపరచేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## వైసీపీ వర్సెస్ టీడీపీ గ్రాఫ్ ఎలా ఉంది..?






రాష్ట్రంలో గత ఎన్నికలు ముగిసి.. 20 మాసాలు అయింది. దీంతో అధికార పార్టీ టీడీపీ.. ప్రతిపక్షం వైసీపీల పరిస్థితిపై చర్చ సాగుతోంది. వైసీపీ గ్రాఫ్ పుంజుకుందని ఆ పార్టీ నాయకులు తరచుగా చెబుతున్నారు ఇక, మాజీ సీఎం జగన్ అయితే.. తాము అధికారంలోకి వచ్చేస్తామని కూడా అంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా.. తమదే విజయమని అంటున్నారు. మరోవైపు.. ప్రజలకు ఎన్నో చేస్తున్నామని.. వారి సంతృప్త స్థాయిలు కూడా బాగున్నాయని సీఎం చంద్రబాబు అంటున్నారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామన్నది టీడీపీచెబుతున్న మాట. ఇదేసమయంలో వైసీపీకి యాంటీ ప్రచారం కొనసాగుతూనే ఉంది. తిరుమల లడ్డూ నుంచి మద్యం అక్రమాలు, జగనన్న ఇళ్లు.. నాయకుల అవినీతి.. రప్పా రప్పా.. ఇలా అనేక విషయాలను టీడీపీ ప్రస్తావిస్తోంది. తద్వారా.. ఒకవైపు తమ పాజిటివి టీని పెంచుతూనే.. మరోవైపు.. వైసీపీని డైల్యూట్ చేసే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో వైసీపీ గ్రాఫ్ నిజంగానే పెరిగిందా? లేక.. పైకి చెబుతున్నమాటేనా? అన్నది ప్రశ్న. క్షేత్రస్థాయిలో వైసీపీపై ఉన్న ఒకే ఒక్క పాజిటివ్ థింకింగ్ ఉంది. అదే.. వైసీపీ ఉండి ఉంటే.. తమకు ఏదో ఒక రూపంలో పథకాలు చేరువ అయ్యేవని.. తమ చేతిలో సొమ్ములు కనిపించేవని మెజారిటీ మహిళలు.. ప్రజలు కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ఇంతకుమించి వైసీపీకి పాజిటివిటీ ఏమీ కనిపించడం లేదు. అయితే.. టీడీపీ తరచుగా సూపర్ సిక్స్‌ను ప్రస్తావిస్తూ.. ఈ వాదనను తుడిచేందుకు ప్రయత్నిస్తోంది. తాము కూడా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామనిచెబుతోంది. టీడీపీ చెబుతున్నది వాస్తవమే అయినా.. సంక్షేమ పథకాల అమలులో నెలల తరబడి గ్యాప్ వచ్చింది. పైగా.. ఫీజు రీయింబర్స్‌మెంటు వంటి కీలక పథకాలను నేరుగా కాలేజీలకు ఇస్తున్న నేపథ్యంలో ఈ సొమ్ము పెద్దగా ప్రచారంలోకి రావడం లేదు. అదే సమయంలో 45 ఏళ్లు నిండిని బీసీలకు చేయూత అందించిన వైసీపీ నిరంతరం ప్రచారం చేసుకుంది. ఇది ఇప్పుడు ఇవ్వకపోవడం ఒక్కటే టీడీపీకి మైనస్ అవుతోంది. సో.. ఎలా చూసుకున్నా.. పాలన పరంగా టీడీపీకి మంచి మార్కులు పడుతున్నా.. ఆర్థిక విషయాల్లో ముఖ్యంగా సంక్షేమాన్ని అమలు చేసే విషయంలో నిరంతరం ప్రజలను సంతృప్తి పరచాల్సి రావడం గమనార్హం.

కర్మ అనుభవించాల్సిందే...

## నాగబాబు సంచలన వ్యాఖ్యలు



వైసీపీకి ఓటు వేసిన పాపానికి అయిదేళ్ల పాటు ప్రజలు కర్మ ఫలాన్ని అనుభవించారని ఇపుడు వైసీపీ నేతలు సూత్రధారులు పాత్రధారులు మద్దతుదారులు ఆ కర్మని అనుభవించాలని నాగబాబు అన్నారు కర్మ అన్నది వెంటాడుతుంది, దేవుడైనా క్షమిస్తాడేమో కానీ కర్మ అయితే క్షమించదు, అనుభవించి తీరాల్సిందే. జనసేన నేత ఎమ్మెల్సీ నాగబాబు తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇవి. చేసిన కర్మము చెడని పదార్థము అని ఆయన పేర్కొన్నారు. కర్మ విషయంలో ఎవరైనా ఒక్కటే అని ఆయన చెప్పారు. కర్మను సైన్స్ అనుకున్నా లేదా దైవత్వంగా చూసినా ప్రతీ యాక్షన్ కి రివర్స్ లో రియాక్షన్ ఉంటుంది అని ఆయన అన్నారు. మంచి పనులు చేస్తే అంతా బాగుంటారని చెడ్డ పనులు చేస్తే అనుభవిస్తారని ఆయన ఆన్నారు. దేవుడి విషయంలో కూడా చెడు పనులు చేస్తే అది మరింత పాపం అని ఆయన అన్నారు. తాజాగా నాగబాబు సామాజిక మాధ్యమంలో ఒక వీడియోని విడుదల చేశారు. అందులో ఆయన అనేక అంశాలు ప్రస్తావించారు.

**సభలో మాట్లాడాల్సింది :** గత నెల 26న లడ్డూ కల్తీ అంశంపై శాసన మండలిలో చర్చ తీర్మానం ప్రవేశ పెట్టారని ఆయన చెప్పారు. అయితే వైసీపీ ప్రతినిధులు సభను సజావుగా జరగనీయకుండా అడ్డుకున్న నేపథ్యంలో ఆ రోజు చర్చను అర్థాంతరంగా ఆపేయడం జరిగిందని అన్నారు. అలా అక్కడ మాట్లాడాల్సిన ఒక మంచి అంశాన్ని గురించి మాట్లాడే అవకాశం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. ఆ అంశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నాకు ఉందనిపించిందని అయన చెప్పారు.

**వైసీపీ అనుభవించాల్సిందే :** వైసీపీకి ఓటు వేసిన పాపానికి అయిదేళ్ల పాటు ప్రజలు కర్మ ఫలాన్ని అనుభవించారని ఇపుడు వైసీపీ నేతలు సూత్రధారులు పాత్రధారులు మద్దతుదారులు ఆ కర్మని అనుభవించాలని నాగబాబు అన్నారు, తిరుమలకు మొక్కులు ముడుపుల రూపంలో భక్తులు హుండీలో వేసిన మొత్తాన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన అన్నారు. అలా కాకుండా కల్తీ లడ్డూల రూపంలో టికెట్ల రూపంలో ఇతరత్రా తప్పులు చేసిన వారు ఆ కర్మ అనుభవించాల్సిందే అని నాగబాబు అన్నారు. దేవుడు అయితే రాగద్వేషాలకు అతీతంగా ఉంటాడు, కర్మకు అవేమీ ఉండవు అది తిరిగి ఇస్తుందని నాగబాబు చెప్పారు.

**కర్మ క్యానర్ కన్నా :** కర్మ అన్నది క్యాన్సర్ కన్నా భయంకరమైనది అని నాగబాబు అన్నారు. ఎవరూ నాశనం కావాలని తాను కోరుకోవడం లేదని తప్పు చేసిన వారిని మాత్రం కర్మ వదిలే ప్రసక్తే లేదని చెబుతున్నాను అన్నారు. క్యాన్సర్ కి చికిత్స ఉందేమో కానీ కర్మకు చికిత్స లేదని ఆయన స్పష్టం చేశారు. క్షమించమని ఆ స్వామివారిని కోరుకోవడం ఒక్కటే ఇపుడు మీరు చేసే ప్రాయశ్చిత్తం అని అన్నారు. ఇప్పటికైనా పాప ప్రక్షాళన చేసుకోవాలని లడ్డూ స్కాం పాత్రధారులకు సూత్రధారులకు మద్దతుదారులకు కోరుతున్నాను అని నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

**వంద తప్పులు చేసేశారు :** తిరుపతి లడ్డూ కల్తీ విషయంలో తప్పులు చేసిన వారు ఇక కర్మ అనుభవించాల్సిందే అని నాగబాబు చెబుతూ సినీ నటుడు తనికెళ్ళ భరణి రాసిన కవితను చదివి వినిపించారు. తన చేత కల్తీ లడ్డూ తినిపించారని తాను కేశవుడినా లేక గరళం మిగిన శివుడినా అని ఆ దేవదేవుడు ఆవేదనతో ఆగ్రహంతో ప్రశ్నించినట్లుగా భరణి ఈ కవితలో రాశారు అన్నారు వంద తప్పులూ చేశారు ఇక వక్కలు లెక్క బెట్టుకోండి నా సుదర్శన చక్రం ఫ్యాన్ కన్నా స్పీడ్ గా వస్తుంది అని స్వామి హెచ్చరించిన వైనాన్ని కూడా ఈ కవితలో భరణి చెప్పారని అంటూ గోవిందా గోవిందా అని నాగబాబు సెటైరికల్ గా ముగించారు. ఆయన పేరు పెట్టి వైసీపీ నేతలను ఏమీ అనలేదు కానీ ఆయన మాటలు పరోక్ష విమర్శలు అన్నీ ఆ పార్టీ నేతలకు ఘాటుగా సూటిగా తగిలేలా ఉన్నాయని అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## వైసీపీ సర్వేలను నమ్ముకుంటోందా?

ఇంకో వైపు చూస్తే వైసీపీకి చెందిన నేతలు వరసగా జైలు పాలు అయ్యారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు జైలుకు వెళ్ళి వచ్చారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్షంగా వైసీపీ ఉంది. అయితే అసెంబ్లీలో వైసీపీ కనిపించడం లేదు, ఆ పార్టీ అధినాయకత్వం అయితే జనంలోకి వెళ్ళడం లేదు, ఇక పార్టీ నాయకులు కూడా జనంలోకి వెళ్తున్న విషయాలు తక్కువగానే ఉన్నాయి. మరో వైపు చూస్తే కనుక మీడియా మీటింగులతోనే బిగ్ సౌండ్ చేసే నేతలు కనిపిస్తున్నారు. ఇటీవల కాలంలో తిరుమల లడ్డూ వివాదంలో కూడా వైసీపీ కొంత ఇబ్బంది పడింది. అయినా సరే తన వైపు వెర్షన్ ని వినిపిస్తోంది.

**జైలు పాలు అవుతున్నారు :** ఇంకో వైపు చూస్తే వైసీపీకి చెందిన నేతలు వరసగా జైలు పాలు అయ్యారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు జైలుకు వెళ్ళి వచ్చారు. ఆయన మీడియా ముందు మళ్ళీ గట్టిగానే మాట్లాడుతున్నారు. అంబటి ఏపీలో హాట్ టాపిక్ అయ్యారని వైసీపీకి సానుభూతి వచ్చిందని ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే ఏపీలో కేవలం ఇరవై నెలలలోనే టీడీపీ కూటమి పని అయిపోయింది అని వైసీపీ నేతలు అంటున్నారు వచ్చేది జగన్ ప్రభుత్వమే అని ధీమాగా చెబుతున్నారు.

**సర్వేలతోనేనే :** ఇదిలా ఉంటే ఆ మధ్యన లిక్కర్ స్కాం కేసులో జైలుకి వెళ్ళి వచ్చిన ఒక నాయకుడు మళ్ళీ సర్వేలు చేయిస్తున్నారు అని అంటున్నారు. ఆయన తాజాగా సర్వే చేయించి అధినాయకత్వం ముందు పెట్టారని ఆ సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వైసీపీ స్వీప్ చేస్తుందని పేర్కొన్నారు అని అంటున్నారు. దానికి కారణాలు ఏమిటి అంటే లడ్డూ ఇష్యూ అధికార పక్షానికి బూమరాంగ్ అయిందని అలాగే అంబటి రాంబాబు ఎపిసోడ్ లో సానుభూతి వచ్చిందని కూటమి పాలన పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని అంటున్నారు. అయితే అంత వ్యతిరేకత కూటమి ప్రభుత్వం మీద నిజంగా ఉందా అన్నది ఒక చర్చ. ఈ రకమైన సర్వే నివేదికను సొంత పార్టీ వారే పెద్దగా నమ్మడం లేదని అంటున్నారు.

**గతంలోనూ అదే తీరు :** ఇక ఆ నాయకుడు గతంలో అంటే వైసీపీ అధికారంలో ఉన్నపుడు కూడా ఇదే తీరున సర్వేలు చేయించి వైసీపీకి ఢోకా లేదని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తుంది అని చెప్పారని గుర్తు చేస్తున్నారు. తీరా ఫలితం చూస్తే దారుణంగా వచ్చిందని అంటున్నారు. అందువల్ల సర్వేలను నమ్ముకోకుండా వైసీపీ జనంలోకి వెళ్ళాలని గ్రౌండ్ రియాలిటీస్ చూడాలని సూచనలు వస్తున్నాయి. ఏ పార్టీ అయినా ప్రజలతో ఉంటేనే జనాల ఆదరణ దక్కుతుందని వైసీపీ ఆ విధంగా ముందుకు సాగాలని తప్పించి సర్వేలను నమ్ముకుంటే మళ్ళీ ఇబ్బందులే ఎదురవుతాయని అంటున్న వారూ ఉన్నారు. మొత్తానికి చూస్తే వైసీపీలో ధీమా పెరుగుతోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా ధీమా ఉండడం తప్పు



లేదు, కానీ అది అతి ధీమా కాకూడదని అంటున్నారు. పైగా గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ ఎప్పటికపుడు చెక్ చేసుకోవాల్సి ఉంటుందై అంతే తప్ప సర్వేల పేరుతో భ్రమలలోకి వెళ్తే ట్రబుల్స్ తప్పవని అంటున్నారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## వేట్లపాలెం ఘటనలో మరో ఇద్దరి మృతి

### 22కు చేరిన మృతుల సంఖ్య - ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమం





**కాకినాడ (మసీదుసెంటర్), విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా వేట్ల పాలెంలోని బాణసంచా తయారీకేంద్రంలో జరిగిన భారీ విస్ఫోటంలో గాయపడ్డ బాధితుల్లో సామర్లకోటకు చెందిన దర్శి పాటి పెదలోవరాజు(38) ఆదివారం తెల్లవారు జామున, దర్శిపాటి రాజు ఎలియాస్ రాజేష్(28) రాత్రి మృతిచెందారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య 22కు చేరింది. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నవారిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. లోవరాజు అన్న కుమారుడు రాజు. వీరిద్దరూ మూడేళ్ల నుంచి బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేస్తున్నారు. లోవరాజుకు భార్య వెంకటలక్ష్మి, కుమార్తె లలిత (17), కుమారుడు ప్రేమ్‌కుమార్(15) ఉన్నారు. పిల్లలిద్దరూ మానసిక దివ్యాంగులు. రాజుకు భార్య రాజేశ్వరి, కుమార్తెలు ఆద్య (3), సింధు (9) నెలలు ఉన్నారు. పేలుడు జరిగిన వేట్లపాలెంలోని సూర్య ఫైర్ వర్క్స్ యజమాని అడబాల అర్జున్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

**జీజీహెచ్ వద్ద రోదిస్తున్న వేట్లపాలెం క్షతగాత్రుల కుటుంబసభ్యులు**

**నిబంధనల ఉల్లంఘనతోనే పేలుడు: మంత్రి సుభాష్**

పేలుడు ఘటనకు యజమాని నిబంధనలు ఉల్లంఘించడమే ప్రధాన కారణమని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతున్న బాధితులను ఆయన ఆదివారం పరామర్శించారు. గత సంవత్సరం రాయవరంలో జరిగిన ఘటనలో 10 మంది మృతిచెందాక బాణసంచా తయారీ కేంద్రాల నిర్వహణలో నిబంధనలు కఠినతరం చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 488 బాణసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని, వాటి యాజమాన్యాలు కొత్తగా రూపొందించిన నిబంధనలు సడలించాలని కోరారన్నారు. అయినా తాము నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీని కష్టతరం చేశామన్నారు. యాజమాన్యం ఆస్తులను జప్తు చేసి వేట్లపాలెం బాధితులకు అందజేస్తామన్నారు.

## కానిస్టేబుల్‌ను బానెట్‌పై ఈడ్చుకెళ్లిన మందుబాబు..

### నిందితుడికి 14 రోజుల రిమాండ్



**గచ్చిబౌలి, విశ్వం వాయిస్ న్యూస్ :** గచ్చిబౌలిలో శనివారం ఉదయం ఓ విలాసవంతమైన బెంజ్ కారు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. మితిమీరిన వేగంతో వెనుక నుంచి ఒక వాహనాన్ని ఢీకొట్టడమే కాకుండా, తనను అడ్డుకోబోయిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను బానెట్‌పై ఈడ్చుకెళ్లి ప్రాణాపాయం కలిగించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి నిందితుడు గుర్రంపాటి తరుణ్‌ను రిమాండ్‌కు తరలించగా.. కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. నిందితుడిని సంగారెడ్డి జిల్లాలోని కంది జైలుకు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు సేకరించారు.

**ప్రమాదం జరిగిందిలా..**

శనివారం ఉదయం కారులో నార్సింగి నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్తుండగా, నానక్‌రామ్‌గూడ వద్ద తెల్లటి బెంజ్ కారు అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టిందని.. శనివారం ?మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రాహుల్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ప్రమాదంలో తాను కారు నియంత్రణ కోల్పోయి డివైడర్‌ను ఢీకొనగా, నిందితుడు కారు ఆపకుండా గచ్చిబౌలి వైపు పరారైనట్లు చెప్పారు. నానక్‌రామ్‌గూడ ప్రమాదంపై సమాచారం అందుకున్న గచ్చిబౌలి IIIT జంక్షన్ వద్ద విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ నర్సింహులు, ఆ బెంజ్ కారును ఆపే ప్రయత్నం చేశారు. మొదట వేగం తగ్గించిన డ్రైవర్, అకస్మాత్తుగా వేగం పెంచి కానిస్టేబుల్ వైపు దూసుకెళ్లాడు. దీంతో ప్రాణరక్షణ కోసం నర్సింహులు కారు బానెట్‌పై పడిపోయారు. కానిస్టేబుల్ బానెట్‌పై ఉన్నాడని తెలిసి కూడా నిందితుడు వాహనాన్ని అతి వేగంగా నడుపుతూ ఆయన ప్రాణాలకు ముప్పు కలిగించాడు. చివరకు ఇతర వాహనదారులు అడ్డుకోవడంతో కారు ఆగింది.

**మద్యం మత్తులో విద్యార్థి**

పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్ష నిర్వహించగా, రక్తంలో ఆల్కహాల్ శాతం 160 ఎమ్జీ/100 ఎమ్ఎల్ గా నమోదైంది. ఇది అనుమతించిన పరిమితి కంటే చాలా ఎక్కువ. నిందితుడిని నార్సింగికి చెందిన 24 ఏళ్ల విద్యార్థి గుర్రంపాటి తరుణ్‌గా గుర్తించారు.

## నాగ్‌పుర్ పరిశ్రమలో పేలుడు.. 18 మంది మృతి

### పేలుడులో ధ్వంసమైన కర్మాగారం



**నాగ్‌పుర్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడ జిల్లా బాణ సంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగి 21 మంది దుర్మరణం చెందిన మర్నాడే మహారాష్ట్ర లోనూ అలాంటి ఘోర విషాదమే చోటుచేసుకుంది. నాగ్‌పుర్ జిల్లాలోని పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో ఆదివారం ఉదయం భారీ పేలుడు కారణంగా 18 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని రావుల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఉదయం 7.00 గంటల ప్రాంతంలో డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఒక్కసారిగా భారీ పేలుడు జరిగింది. ప్రమాద ధాటికి ఫ్యాక్టరీ భవనం పూర్తిగా ధ్వంసమైంది. నాగ్‌పుర్ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.

## కళాశాల బస్సును ఢీ కొట్టిన బైక్..

### ముగ్గురు యువకుల మృతి

**పెదపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** అతివేగం ముగ్గురు యువకుల ప్రాణాలను బలి తీసుకుంది. బైక్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు ఓ ఇంజినీరింగ్ కళాశాల బస్సును ఢీ కొట్టి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఏలూరు జిల్లా పెదవేగి మండలం జానంపేట ఎఫ్‌సీఐ గోడౌన్స్ సమీపంలో జరిగింది. ఏలూరు బీడీ కాలనీకి చెందిన ఈ ముగ్గురూ కూలి పనులు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకున్న ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ వివరాలు సేకరిస్తున్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**గుర్రంపోడు, విశ్వం వాయిస్ న్యూస్ :** అప్పుల బాధతో రైతు పురుగుమందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్సై వెంకన్నగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం తెరాటిగూడెం గ్రామానికి చెందిన కన్నెబోయిన గోవిందు (55) తనకున్న 3 ఎకరాలతో పాటు మరో 7 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగుచేశారు. దిగుబడి రాకపోవటం, కొన్నేళ్లుగా పరిస్థితులు అనుకూలించక సుమారు రూ.8 లక్షల వరకు అప్పులయ్యాయి. వాటిని తీర్చడానికి మార్గం కనిపించక మనస్తాపానికి గురై, గత నెల 26న ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ 28న రాత్రి మృతి చెందారు. గోవిందు భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




## ఇమ్యూనిటీ పెంచే ఆమ్లా క్యాండీ..





ఉసిరి విటమిన్ సి, పోషకాలకు నిలయం, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. పిల్లలకు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఇంట్లో ఉసిరి క్యాండీని సులభంగా తయారు చేసుకోవచ్చు. చెఫ్ పారుల్ గుప్తా సూచించిన విధంగా, ఎండలో ఆరబెట్టాల్సిన అవసరం లేకుండా, ఉసిరిని ఉడికించి, పేస్ట్ చేసి, చక్కెర, ఇతర పదార్థాలతో కలిపి చిక్కగా ఉడికించి, సెట్ చేసి, ముక్కలుగా కట్ చేసి చాట్ మసాలా, చక్కెరతో కలిపితే రుచికరమైన, పోషకమైన మిఠాయి సిద్ధం. ఉసిరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి, అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఉసిరి తినడం వల్ల జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఇందుకోసం మీరు ఉసిరి జెల్లీని కూడా తయారు చేసుకోవచ్చు. దీనిని పిల్లలు కూడా మంచి స్నాక్స్ ఐటమ్‌గా తినడానికి ఇష్టపడతారు. వారికి ఇంట్లో తయారుచేసిన ఈ పోషకమైన ఉసిరి క్యాండీని ఎలాంటి టెన్షన్ లేకుండా తినిపించవచ్చు. బయట ఎండలో ఎండబెట్టకుండా ఆమ్లా మిఠాయిని తయారు చేయడానికి సులభమైన ఉపాయం ఉంది. అదేలాగో ఇక్కడ చూద్దాం... ఇంట్లోనే క్యాండీ తయారు చేసుకుంటారు. కానీ, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఆమ్లా క్యాండీని సరిగ్గా తయారు చేయలేకపోతుంటారు. అలాంటి వారికోసం ప్రముఖ చెఫ్ పారుల్ గుప్తా తన యూట్యూబ్ ఛానెల్‌లో దీని గురించి కొన్ని వివరాలను అందించారు. ఈ పద్ధతిలో మీరు ఆమ్లా క్యాండీని సులభంగా తయారు చేసుకోవచ్చు. మీరు దీన్ని ఎండలో ఆరబెట్టాల్సిన అవసరం లేదు. ఆమ్లా క్యాండీ తయారు చేయడానికి ముందుగా.. ఉసిరి కాయలను బాగా కడిగి మరిగించాలి. ఆమ్లా సరిగ్గా ఉడికిన తర్వాత, దానిని చిన్న ముక్కలుగా కోయాలి. తరువాత మిక్సర్ జార్‌లో ఆమ్లా ముక్కలు వేసి, సరిపడా అల్లం ముక్కలను వేసి పేస్ట్ లా చేయాలి. ఇప్పుడు ఒక పాన్ లో కొంచెం నెయ్యి వేడి చేయండి. నెయ్యి వేడి అయిన తర్వాత ఆమ్లా పేస్ట్, చక్కెర, ఉప్పు, నల్ల ఉప్పు వేసి బాగా ఉడికించాలి. కొంత సమయం తర్వాత, ఈ పేస్ట్ చిక్కగా అవుతుంది. తరువాత నిమ్మరసం, నీటిలో కలిపి చిక్కగా తయారు చేసిన మొక్కజొన్న పిండి నీరు పోసి బాగా కలపండి. తరువాత ఒక చిన్న చెంచా నెయ్యి వేసి బాగా ఉడికించాలి. మిశ్రమం చిక్కగా మారడం ప్రారంభించినప్పుడు, మంటను ఆపివేయండి.

ఒక ట్రేలో అల్యూమినియం పేపర్ వేసుకుని, ఈ మిశ్రమాన్ని దానిపై పోయాలి. మిశ్రమం పూర్తిగా గట్టిపడే వరకు వేచి ఉండండి. తర్వాత మీకు అనుకూలంగా ఈ మిశ్రమాన్ని కావాల్సిన సైజులో ముక్కలుగా కట్‌చేసుకోండి. చివరగా, చక్కెర, కొద్దిగా చాట్ మసాలా వేసి, క్యాండీ ముక్కలపై అప్లై చేయండి. ఈ విధంగా మీరు ఇంట్లోనే ఆమ్లా క్యాండీని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇది మీకు 10 నుండి 15 రోజుల వరకు తాజాగా, టేస్టీగా ఉంటుంది. రోజుకు 2 నుండి 3 సార్లు ఆమ్లా క్యాండీ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 03 మార్చి 2026




www.viswamvoice.com

# రాజమహేంద్రవరం రూరల్ టిడిపి వినూత్న సేవా స్ఫూర్తి..

## ఎమ్మెల్యే గోరంట్ల జన్మదినోత్సవం సందర్భంగా భారీ ఉచిత రక్త పరీక్షల శిబిరం..



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 15వ తేదీన రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్యాడర్ వెల్ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్వయంగా ప్రారంభించారు. పార్టీ శ్రేణుల ఆరోగ్య పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు, యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, ఐటీడీపీ సభ్యులు, మహిళా కమిటీలు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులకు పూర్తి స్థాయి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఆరోగ్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ మాట్లాడుతూ పార్టీ కేడర్ ఆరోగ్యం సంక్షేమంపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎప్పుడూ ఆలోచనలు చేస్తారని. వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారని తెలిపారు. అందుకే ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని ముందస్తుగా ఆయనకు అత్యంత ఇష్టమైన ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే ఈ పరీక్షలు చేయించుకున్న వారికి రిపోర్టుల ఆధారంగా తమ జిఎస్ఆర్ హాస్పిటల్‌లో మొదటిసారి ఉచితంగా ఓపి ఉంటుందని. ఆ



తర్వాత ప్రత్యేక రాయితీ ధరలో ఉంటుందని. అలానే సంవత్సరానికి ఒక్కసారి ఉచితంగా రక్త పరీక్షలు చేసి అందుకు అనుగుణంగా సలహా ఇవ్వడంతో పాటు తమ కమిటీ ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. అలానే ఈ కార్యక్రమం గోరంట్ల శాంతా రావు మెడికల్ సెంటర్ హాస్పటల్ నందు ఐదు రోజులపాటు కొనసాగుతుందని పార్టీ క్యాడర్ అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కడియం మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి ప్రసాద్, రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ అధ్యక్షులు మార్ని వాసుదేవ్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ పార్టీ శ్రేణుల ఆరోగ్య సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని పేర్కొన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు.

# కష్టకాలంలో కరుణామృతం

### 34 మందికి రూ.30.86 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.30.86 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాయి ఆర్చరీ అకాడమి విద్యార్థుల ప్రతిభ స్టేట్‌కు 5 మంది ఎంపిక

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



ఇటీవల ఫిబ్రవరి 28వ తేదీ శనివారం పిఠాపురంలో నిర్వహించిన ఉమ్మడి ఈస్ట్ గోదావరి జిల్లా ఆర్చరీ సెలెక్షన్ కమ్ టోర్నమెంట్‌లో సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన 52 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆర్చరీ జిల్లా కార్యదర్శి పి.లక్ష్మణ్ తెలిపారు. అమలాపురంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సాయి ఆర్చరీ అకాడమి విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో విశేష ప్రతిభ చాటుకున్నారు. అండర్-15 విభాగంలో ఎస్.జె.అంజని అద్భుతమైన ప్రదర్శనతో సిల్వర్ మెడల్ సాధించి అకాడమికి గౌరవాన్ని తీసుకొచ్చింది. అండర్-13 విభాగంలో జి.తనీష్ నాయుడు, ఎ.హర్ష మణికంఠ, ఎన్. ప్రణయ్, డి.వెంకట హవన్‌లు మెరుగైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని సాయి ఆర్చరీ అకాడమి వ్యవస్థాపకుడు దేశంశెట్టి సాయిబాబు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు మార్చి 11, 12, 13 తేదీలలో నూజివీడు (కృష్ణా జిల్లా)లో నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనేందుకు అకాడమి విద్యార్థులు కఠిన సాధన కొనసాగిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. సాయి ఆర్చరీ అకాడమి విద్యార్థులు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# కళా వేదికను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ




**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం ద్వారపూడి గ్రామంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఎనిమిది లక్షల వ్యయంతో డాక్టర్ నాగులపల్లి సీతారామ స్వామి నాయుడు వారి కుటుంబ సభ్యులుచే నిర్మించిన కళావేదికను ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ ,జనసేన పార్టీ నాయకులు మర్రెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అనంతరం విద్యార్థినుల నృత్యం ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా తాపేశ్వరం సురుచి ఫుడ్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చాట్రాతి జానకీ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులా శ్రీరంగారావు, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు తేతలి నారాయణ రెడ్డి, ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ రమాదేవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యరగతపు బాబ్జి, చేకూరి రమేష్ రాజు, జనసేన నాయకులు చింతా దొరబాబు, తెలుగుదేశం నాయకులు సత్తి సత్యనారాయణ, అడబాల బుల్లబ్బులు, బిజెపి నాయకులు కోన సత్యనారాయణ, నీలా సత్యనారాయణ,పసుమర్తి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు బత్తిన రాజ రాజేశ్వరి, ఎస్ఎంఎస్ చైర్మన్ కంకటాల మురళీ కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోలవరం నిర్వాసితులకు

# శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలి

### ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన ఆదివాసీ జేఏసీ నేతలు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,రంపచోడవరం ప్రధాన కేంద్రంలో ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికి పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని,పోలవరం నిర్వాసితులకు గతంలో ప్రధాన ఆదాయ వనరులు ఐన జీడి మామిడి తోటలో జీడిపిక్కలు మరియు మామిడికాయలు సేకరించుకొనుటకు పాత గ్రామాల్లో ఉన్న జీడి మామిడి తోటలకు వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని,లేదంటే 42 గ్రామాల ప్రజలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లో జీడిపిక్కల ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల ఏర్పాటు చేసి యువతీ యువకులకు ఉపాధి విజ్ఞప్తి చేశారు.ఈ పై విషయాలపై ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, బి.చక్రి మొదలైన వారు పాల్గొన్నారు.

# తులసిరెడ్డిని సత్కరించిన పట్నాల శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలో జరుగుతున్న తెలుగు మహాసభలకు హాజరయ్యేందుకు వెళ్తున్న కడప మాజీ జడ్పీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి మార్గమధ్యలో రాజమండ్రి మంజీరా హోటల్ లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోడా వెంకట్ సూచన మేరకు జిల్లా ప్రధానకార్యదర్శి(ఆర్గనైజేషన్) పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తులసిరెడ్డికి చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధానకార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, మాజీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్,రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్ జహ బేగ్,జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు రఫీ ఉల్లాహ్ బేగ్,గన్నిన రామారాయుడు,ఇజ్జు సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొతా శారద తదితరులు పాల్గొన్నారు.

# భరత్‌ను విమర్శించే స్థాయి మీది కాదు

### కల్తీపాల బాధితులకు న్యాయం చేయాలని భరత్ అడగడం తప్పా?

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అనూ యాదవ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కల్తీపాల బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్‌ను విమర్శించే స్థాయి జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణకు లేదని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, వైసీపీ నాయకురాలు అనూ యాదవ్ మండిపడ్డారు.కల్తీపాల బాధితులకు న్యాయం చేయాలని భరత్ అడగడం తప్పా అని ఆమె ప్రశ్నించారు.క్వారీ మార్కెట్ సెంటరులోని తన నివాసంలో సోమవారం అనూ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అనుశ్రీ సత్యనారాయణ ఒక థియేటర్ యజమాని, ఫిలిం డిస్ట్రిబ్యూటర్ అంతే అని తేల్చేశారు. జనసేనపార్టీ నుంచి ఆమధ్య సస్పెండ్ అయిన అనుశ్రీ తనస్థాయికి మించి భరత్ రామ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంసరికాదని హితవు పలికారు.కూటమి పాలన ఎలాఉందో అందరికీ తెలుసని,ఈవీఎంల ద్వారా వారంతా గెలిచారని ఆమె విమర్శించారు.పార్కులు సరిగాలేవని,ప్రజలు కుటుంబాలతో ఆహ్లాదంగా గడపడానికి అనువైన పార్కు నగరంలో ఒకటీ లేదని,భరత్ రామ్ ఎంపీగా ఉన్న సమయంలో పార్కులను అభివృద్ధి చేశారని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్కుల నిర్వహణ నీరుగార్చారని అనూ యాదవ్ విమర్శించారు. ఇకనైనా అనుశ్రీ సత్యనారాయణ వాస్తవాలు గ్రహించాలని,ఇకపై మాజీ ఎంపీ భరత్ ను నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేదిలేదని అనూయాదవ్ హెచ్చరించారు.

### మార్చి 6న ఛలో విజయవాడను

# విజయవంతం చేద్దాం..

### - పోరాట దీక్షకు సమగ్ర శిక్ష ఉద్యోగులు తరలిరావలెను

### - జిల్లా పిటిఐల అధ్యక్షులు ఆర్.వెంకటేష్ పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏళ్ల తరబడి అరకొర జీతాలతో పనిచేస్తున్నా ఇప్పటికీ గుర్తించకుండా ఉద్యోగుల జీతాల పెంపు మరియు రెగ్యులర్ చేసే విషయాలపై కూటమి ప్రభుత్వం దాటి వేత ధోరణి అవలంబిస్తుందని సమగ్ర శిక్ష తూర్పు గోదావరి జిల్లా జేఏసీ నాయకులు ఆర్ వెంకటేష్ ఆరోపించారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు.తాము చేస్తున్న ఉద్యోగాలకు ఎటువంటి భద్రత కల్పించలేదని,మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినప్పటికీ మా ఆవేదన అరణ్య రోదనే అయ్యిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అలాగే ఇటీవల రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ఇప్పటికే పక్క రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువగా జీతాలు ఇస్తున్నామని ఇక జీతాలపెంపు బాధ్యత కేంద్రానిదే అని మాట దాటవేశారు. గతం ప్రభుత్వంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 23 రోజులు పోరాట దీక్ష చేయగా ప్రభుత్వం చర్చలకు పిలిచి కొన్ని హామీలు ఇచ్చిందని ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలన్నీ గాలికి వదిలి వేసిందని ఇక విధిలేని పరిస్థితుల్లో సమగ్ర ఉద్యోగులు పోరుబాట పట్టవలసి వచ్చింది.సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరూ మార్చి 6వ తేదీన జరుగబోయే పోరాట దీక్షకు అధిక సంఖ్యలో పాల్గొని మన ఉద్యోగ భద్రత విషయంలో ప్రభుత్వం నుండి ఖచ్చితమైన హామీ సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిరప రాజు ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, రాంబాబు, మోహిని, సుధీర్, రంగంపేట అధ్యక్షులు బి.వెంకటేష్, సమగ్ర శిక్ష జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ హరీష్ బాలయోగి



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

వైద్య ఖర్చుల నిమిత్తం రీయింబర్స్మెంట్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు హరీష్ బాలయోగి చెక్కులను పంపిణీ చేశారు. అమలాపురంలోని తన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 19 మంది లబ్ధిదారులకు రూ.19,62,980/- (పందొమ్మిది లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు)లను అందజేశారు. ఈ మొత్తంలో 17 మందికి రీయింబర్స్మెంట్ చెక్కులు అందజేయగా, మరో ఇద్దరికి ఎల్‌ఓసీలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేసినట్లు ఎంపీ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ సత్వర సహాయం అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని లబ్ధిదారులు తెలిపారు. తమ సమస్యను ప రి ష్ క రి ం చ డ ం లో సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, అలాగే చెక్కులు అందజేసిన ఎంపీ హరీష్ బాలయోగికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!

నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!

- ⚡ బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- 🌎 అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- 📊 విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS

WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:
https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం, 03 మార్చి 2026
www.viswamvoice.com





### రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు

# శ్రీకారం చుట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్

## రామచంద్రపురంలో పలు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్ ప్రారంభం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో రామచంద్రపురం పట్టణం, పరిసర గ్రామాల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు. రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు తో కలిసి ప్రారంభించారు. స్థానిక 27వ వార్డులో రూ.10.60 లక్షలతో సీసీ డ్రైన్లు, రూ.18.50 లక్షలతో సీసీ రోడ్లు, 3వ వార్డులో సీసీ రోడ్డు, 7వ వార్డులో రూ.15.60 లక్షలతో సీసీ రోడ్డు, 9వ వార్డులో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు, 15వ వార్డులో రూ.8.50 లక్షలతో తాగునీటి పైపులైన్, 16వ వార్డులో రూ.13 లక్షలతో సీసీ డ్రైన్-రోడ్డు, 17వ వార్డులో రూ.7.70 లక్షలతో సీసీ డ్రైన్ పనులను ప్రారంభించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చోడవరం గ్రామంలో రూ.28 లక్షలతో సీసీ రోడ్డు,నరసాపురపుపేట లో నాలుగు సీసీ రోడ్లకు రూ.21 లక్షలు, ఓదూరు గ్రామంలో రూ.11 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ ఏసురత్నం, రామచంద్రపురం పట్టణ--రూరల్ కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఒకేరోజు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శ్రీకారం చుట్టడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళ్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తు న్నామన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా బీజేపీ 'జనతా వారధి'

## లిక్కర్ కేసులో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ - జేసీకి వినతిపత్రం అందజేసిన అడబాల, నల్లా పవన్



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అమలైన లిక్కర్ పాలసీలో జరిగిన భారీ ఆర్థిక కుంభకోణంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి, సంబంధిత నిందితులను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చీకురుమెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం అమలాపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట 'జనతా వారధి' హెల్ప్‌లైన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2019-2024 మధ్య జరిగిన లిక్కర్ కుంభకోణంపై నిందితులను అరెస్టు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతికి వినతిపత్రం అందజేశారు. దీనిపై విచారణ జరిపించాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అమలాపురం 25వ వార్డులో మంచినీటిలో డ్రైనేజీ నీరు కలుస్తోందని స్థానిక మహిళలతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు జేసీ ఆదేశాలు ఇచ్చారు. ఇంకా పలు ప్రజా సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, రూరల్ మండల అధ్యక్షులు బొంతు శివాజీ, అయినవిల్లి మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, అల్లవరం మండల అధ్యక్షులు నారాయణమూర్తి, సీనియర్ నాయకులు గోకరకొండ గంగన్న స్వామి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు సంసు సాదిక్, డీవీఎస్ రాజు, బండి శ్రీను, దాకే వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జీవితం విజయోత్సవ గాథపై వ్యాసరచన పోటీలు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం,అయినపురం గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన జీవితం విజయోత్సవ గాథ పై ఆర్కే పిన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం కు చెందిన మెల్లం రవికుమార్ సౌజన్యంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆదివారం అయినాపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో కే బి కే స్టడీ సర్కిల్ కాశి బాలకృష్ణ, గడ్డం బాబ్జి లు విద్యార్థులకు వ్యాసరచన పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. అయినాపురం పంచాయతీ పరిధిలోని ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు కనీస రిజిస్ట్రేషన్ ఫీజు 5 రూపాయలు చెల్లించి పోటీ పరీక్షల్లో 120 మంది పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రైజ్ మనీ క్రింద మొదటి బహుమతి రూ. 7500-/, రెండో బహుమతి రూ. 5000-/, మూడో బహుమతి రూ. 2500-/ నగదు బహుమతి మాత్రమే ఇవ్వనున్నారు. పరీక్షలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పరీక్ష ప్యాడ్ తోపాటు, స్కేల్, పెన్ను పెన్సిల్లు ఇచ్చి నిర్వాహకులు ప్రోత్సహించడం జరిగింది. ఆర్కే పిన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిభ పోటీలు నెరవేర్చడం జరిగిందని స్థానిక కే బి కే స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు కాశి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవితం, విజోత్సవ గాదపై వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడారు. స్థానిక సర్పంచ్ మోకా రామారావు మాట్లాడుతూ నేడు ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చాలామందికి తెలియడం లేదని, కేవలం అంబేద్కర్ రాజ్యాంగం రాశారని, రిజర్వేషన్లు తెచ్చారని తప్ప ఆయన డిగ్రీ కూడా తెలియని వ్యక్తులు చాలామంది ఉన్నారు అన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంతోపాటు, ఆయన చేసిన పోరాటాలు, విజయ గాథలు నేటి తరానికి తెలియాలని విశాఖపట్నం కు చెందిన ఆర్కే పిన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి మెల్లం రవికుమార్ సహకారంతో స్థానిక కేబీకే స్టడీ ప్రతినిధులు ఈ పరీక్షలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎం ఆశీర్వాదం మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ప్రపంచంలోని సభ్యత్వం కలిగిన 198 దేశాలు యుఎన్ఓ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన జయంతి ఏప్రిల్ 14న వరల్డ్ నాలెడ్జ్ డే గా ప్రకటించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ సమాచారాన్ని భారతదేశంలోని పత్రికలు మీడియాలో ఎక్కడ ప్రచురించకపోవడం దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా లండన్ యూనివర్సిటీ లో అంబేద్కర్ ఎంతోమంది ప్రొఫెసర్ల దగ్గర విద్యను అభ్యసించి విశాల భారతదేశానికి వచ్చి కత్తికంటే కలం గొప్పదని నిరూపించి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన లిఖిత రాజ్యాంగాన్ని అందించడం జరిగిందన్నారు. నేటి యువత అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి యొక్క అడుగుజాడల్లో నడిసి ఉన్నత విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలన్నారు. ముఖ్యంగా ఇటువంటి పోటీ పరీక్షలకు తమ పిల్లలను పంపించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయినాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం మాజీ సభ్యులు ఇసుక పట్ల శివకుమార్, తిరికోటి సురేష్, గడ్డం బాబ్జి,మధుర నాగేశ్వరరావు, కె.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా (సోమవారం) జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి రాహుల్ మీనా, ఐపీఎస్, జిల్లా అదనపు ఎస్పి ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. ఎస్పి ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంచేలా ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్పి బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్‌తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నేషనల్ సైన్స్ డే వేడుకకు

# హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరంలోని ఆపిల్ స్కూల్‌లో జరిగిన నేషనల్ సైన్స్ డే వేడుకలకు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ పరికరాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను ఎంపీ హరీష్ బాలయోగి అభి నందించారు.

### పదవ తరగతి విద్యార్థులకు

# ఉచితంగా పరీక్ష కిట్లు అందజేత



**కాట్రేనికోన విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, కాట్రేనికోన మం డలం, స్థానిక పల్లంకుర్రు గ్రామ పరిధిలోని సాపేవారిపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 34 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రామ వాసి, పాఠశాల పూర్వ విద్యార్థి అయిన జంగా పురుషోత్తం రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.సుధ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగా పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, పెద్దల పట్ల వినయ విధేయతలు అలవర్చుకొని, మెరుగైన విజ్ఞానంతో ఉన్నత విద్య కొనసాగించాలని తద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆ దిశగా మీరు పయనించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. సుధ మాట్లాడుతూ సొంతఊరిలో తను చదువుకున్న పాఠశాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న పురుషోత్తం గారిని ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా పాఠశాల మొదటి సహోపాధ్యాయులు ఎన్.ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష కిట్లను అందజేయడంతో పాటు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమతులు కూడా అందిస్తున్నారని, వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రతి ఒక్కరూ పోటీతో చదవాలని విద్యార్థులకు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమం చేస్తున్న పురుషోత్తంని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గెడ్డం ప్రదీప్, ఎం.శ్రీనివాసరాజు, వై.కృష్ణ, బి. దుర్గాభవాని, ముంతాజ్ బేగం, కొల్లి బేబీ, చెల్లి దీపిక, కె. శ్రీనివాసరావు, పురుషోత్తం గారి బంధువులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### కల్తీ ఆహారం కారణంగా

# దేశంలో ఏటా సుమారు 10 కోట్ల మందికి అనారోగ్యం

### జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆహార కల్తీ నివారణకు చర్యలు చేపట్టాలి ఆ శాఖను పటిష్టం చేయాలి ముత్యాల బాబ్జి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, కల్తీ ఆహారం కారణంగా దేశంలో ఏటా సుమారు 10 కోట్ల మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. నిత్యం ఆసుపత్రులకు వెళుతున్న వారిలో 20 శాతం మంది కల్తీ ఆహార బాధితులే.కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన ఆహార భద్రత సూచీ 2023.24 ప్రకారం ఆహార కల్తీ నివారణలో కేరళ, తమిళనాడు మొదటి రెండు స్థానాల్లో ఉంటే ఆంధ్రప్రదేశ్ 28 వ స్థానంలో ఉంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆహార కల్తీని గుర్తించేందుకు ఐదు ల్యాబులను మంజూరు చేసింది.చిన్న,పెద్ద హోటళ్లు, రోడ్డు మార్జిన్ దుకాణాలు, టీ స్టాల్స్ లాంటివి ప్రతి జిల్లాలో దాదాపు 10 వేల ఉంటే, వాటిని తనిఖీ చేసేందుకు ఆహార తనిఖీ అధికారులు అరకొరగా ఉన్నారు రాజమండ్రిలో కల్తిపాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రజారోగ్యానికి పెను సవాలుగా మారిన ఆహార కల్తీ, నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి.ఈ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు అదనంగా సిబ్బందిని నియమించాలని కోరుతున్నాం అని ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

### రోడ్డు పనులకు భూమిపూజ చేసిన

# సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లా ఎనక్లేవ్‌లో గ్రామ అభివృద్ధికి కీలకమైన రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ప్రధాన అతిథిగా హాజరై శుభారంభం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజిఎస్) నిధుల నుండి రూ. 18 లక్షల వ్యయంతో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సౌకర్యాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగిస్తామని స్పష్టం చేశారు. నల్లా ఎనక్లేవ్ ప్రాంతంలో వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు కూడా ఈ పనుల ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఆర్.ఎస్.ఎస్. సూరపరాజు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ అధికారులకు ఆదేశించారు.

# జి.కొత్తపల్లి, అవెల్తి అగ్ని ప్రమాద బాధితులకు సహాయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధి కొత్తపల్లి, అవెల్తి గ్రామాల్లో ఇటీవల కాలంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల నాలుగు తాటాకిళ్ళు కాలిపోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాలకు, మరో అనాధ బాలికకు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు తన వంతుగా ఇతోధిక సాయం అందించారు. ఈ రెండు గ్రామాల్లోనూ ఆయన సోమవారం పర్యటించారు. బాధితులకు ఉపశమనం చర్యలు చేపట్టి ఊరట కలిగించారు. ముందుగా గొంధి కొత్తపల్లి చేరుకున్నారు. ఈ గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకు ఇళ్ళు దగ్ధం అయ్యాయి. పల్లా నారాయణమ్మ, బర్ల సింహాచలం, పెంటపాటి వరలక్ష్మిలకు చెందిన పక్క పక్కన ఉన్న మూడు తాటాకిళ్ళు విద్యుత్ ఘాతానికి ఏక కాలంలో దగ్ధం అయ్యాయి. నాలుగు కుటుంబాలు నిరాశ్రయం అయ్యాయి. పార్టీ స్థానిక నాయకుడు ఈగల రవికుమార్ సమన్వయంతో ఈ అగ్ని బాధితులను ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. అలాగే తండ్రి మరణంతో అనాధగా మారిన ఓ బాలికను ఈగల రవికుమార్ సిఫారసుతో ముద్రగడ పరామర్శించారు. వీరి ఐదు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, రెండేసి దుప్పట్లు, రూ. 2,000 లు చొప్పున నగదును ముద్రగడ పంపిణీ చేశారు. అలాగే మండుటెండలో అతి ప్రయాసమీద అవెల్తి చేరుకుని ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో గృహం దగ్ధమైన బాదితురాలు గోము చెల్లాయ్యమ్మను కూడా పరామర్శించారు. ఈమెకు కూడా 25 కేజీల బియ్యం, రెండు దుప్పట్లు, రూ. 2,000 నగదును ముద్రగడ గిరిబాబు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. తన నైతిక బాధ్యతను నెరవేర్చారు. ఈ బాధితులు అందరికీ భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు. పలువురు పాల్గొన్నారు.

# సమాజానికి విలువైన సేవలు అందిస్తున్న దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్

**– దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఉచితంగా పంపిణీకి కొలతలు స్వీకరణ**




**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు ఉచితంగా అందించడానికి కొలతల శిబిరం ఏర్పాటు చెయ్యడం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ,ఉభయ గోదావరి జిల్లాలు,కోనసీమ జిల్లా, ఏలూరు జిల్లాల నుండి 60 మంది దివ్యాంగులు ఈ శిబిరానికి విచ్చేసి కొలతలు ఇవ్వడం జరిగింది అని, ఈ కృత్రిమ అవయవాలు కావలసినవారు తమ 9391089381 సంస్థను సంప్రదించిన వారికి ఉచితముగా అందిస్తామని తెలియజేశారు. ముఖ్య అదితి మాట్లాడుతూ, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు సమాజానికి చాలా ఉపయోగకరమైనవి అని తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.పలువురు దాతలు కార్యక్రమానికి ఆర్థికంగా సహాయపడ్డారు. వారిలో ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు, గుడ్ కేర్ వృద్ధాశ్రమం యాజమాన్యం కావూరి వరలక్ష్మి,సురేష్ కుమార్,పాస్టర్ బాబురావు, బాబు, ప్రవీణ్,దాస్ కళ్యాణి,టీచర్ మోహన్, బాలకృష్ణ,మారుతీ సూపర్ మార్కెట్ వారు,తోట వెంకన్న,యాళ్ల బాబురావు, తదితరులు సహాయం అందించారు. ఈ కార్యక్రమం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు తొర్లపాటి రాజు, అనపర్తి రాజు, సాధానాల కిషోర్,సుబ్బు,కే. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడిని, ఖమేనీ హత్యకు నిరసన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా, ఇజ్రాయెల్ కలసి ఇరాన్‌పై దాడిచేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా కేంద్రం రాజమహేంద్రవరం శ్యామల సెంటర్ లో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.మధు లు మాట్లాడుతూ ఇరాన్ ప్రజలతోపాటు ఆ దేశ సుప్రీం ఖమేనీ భవనంపై దాడిచేసి, హత్యచేయడం, పాఠశాలలపై బాంబులువేసి పిల్లల్ని చంపడం సామ్రాజ్యవాద దురహంకారానికి పరాకాష్ట. ఈ దాడులు ఇరాన్ దేశ సార్వభౌమాధికారాన్ని, ఐక్యరాజ్య సమితి నిబంధనావళిని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలను దారుణంగా ఉల్లంఘించడమే. ఈదాడులను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇరాన్ పై దాడి అసలు లక్ష్యం గల్ఫ్ ఉన్న సహజవనరు లన్నింటినీ స్వాధీనంలోకి తీసుకోవడం. అమెరికన్ సామ్రాజ్యవాదం చేసిన దురాగతాల ఫలితంగానే ఉగ్రవాద సంస్థలు పుట్టాయి. నేడు వాటిని సాకుగా చూపి వివిధ దేశాలపై దాడులు చేస్తున్నది. ఆయా దేశాల వనరులను కాపాడుకునేందుకు తమకు తోచిన రీతిలో పోరాడుతున్న ప్రభుత్వాలను బలవంతంగా లొంగదీసుకుంటున్నది. 2003లో ఇరాక్ చేతిలో అణ్వస్త్రాలున్నాయని ఆరోపించి, ఆ దేశంపై దాడిచేసి, సద్దాం హుస్సేనన్ను చంపిన అమెరికా, ఇప్పుడు ఇరాన్పై తిరిగి అదే తరహా దాడికి పూనుకుంది. పశ్చిమాసియాలో అమెరికా వందలాది సైనిక స్థావరాలు నెలకొల్పి, తమకు నిరంతర ప్రమాదాన్ని సృష్టించడాన్ని ఇరాన్ వ్యతిరేకిస్తోంది. అనేక దశాబ్దాలుగా ఇరాన్లో తమ అనుకూల, తొత్తు ప్రభుత్వాన్ని నెలకొల్పుకునేందుకు అమెరికా పూనుకుంది. తమకు లొంగని కారణంగానే ఇరాన్పై ఈ దాడులకు ప్రస్తుతం పూనుకున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటించిన భారత ప్రధాని మోడీ నరహంతక ఇజ్రాయెల్కు మద్దతు ప్రకటించడం ద్వారా గతంలో మన ప్రభుత్వాలు పాలస్తీనాకు మద్దతుగా నిలిచిన వైఖరి నుండి పూర్తిగా వెనుదిరిగాడు. ఈ పర్యటన ముగిసిన 2 రోజుల్లోనే ఈ దాడి జరిగింది. ఇరాన్పై జరిగిన దాడిని ఖండిస్తూ భారత ప్రభుత్వం ప్రకటన చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. శాంతి కాముకులైన భారత ప్రజానీకం మోడీ తీసుకున్న వైఖరిని వ్యతిరేకించాలి. అలాగే అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని, దాని తొత్తు ఇజ్రాయెల్ని ఓడించడంలో ప్రపంచ ప్రజలంతా ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జువ్వల రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఎస్ మూర్తి, కర్రి రామకృష్ణ, రామచంద్రరావు, సుబ్రహ్మణ్యం, నాయకులు ప్రకాష్, సిపిఐ నాయకులు కె రాంబాబు, నల్లా రామారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సాహిత్యంపై సదస్సు నిర్వహించిన ఆదిత్య రమాదేవి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బిహెచ్.వి.రమాదేవి వైద్య కళాశాలలో నిర్వహించిన మూడవ ప్రపంచ మహాసభలో గిరిజన జానపద సాహిత్యంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో నెల్లూరుకు చెందిన రాంబాబు గుంటూరుకు చెందిన రాంబాబు శ్రీనివాసు సత్యనారాయణ డాక్టర్ పి వి బి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. జానపద సాహిత్యం భక్తీలోని పల్లె పాటలలోని కొమ్మదాసులోని లంబాడి తోలుబొమ్మలాటలు బ్రహ్మంగారి నాటకంలోనూ, చలనచిత్ర రంగంలోనూ పెళ్లి పాటల్లోనూ, ఊయల పాటలు, చందమామ గుమ్మాడి జాజర వంటి అనేక పాటలు ఆమె ఉదాహరణలతో చెప్పారు. మనసుకి ఆహ్లాదాన్ని కలిగిస్తాయని ఒత్తిడిని దూరం చేస్తాయి కాబట్టి వీటికి జనాదరణ ఎక్కువ ఉంటుందని ఆమె చెప్పారు. గుంటూరు నుండి వచ్చిన శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక వైద్య గ్రంథాలు ప్రకృతి వైద్యం వంటి వాటి వల్ల ఎంతోమందికి స్వస్థత చేకూరుతుందని, సరైన సమయంలో ఈ కషాయాలు అల్లం మిరియాలు దాని బారి నుండి కాపాడాయని ఆయన చెప్పారు. వ్యాఖ్యాతగా అనేక సంఘటనని పాటని గుర్తుచేసిన విశ్లేషకురాలు డాక్టర్ రమాదేవి ప్రసంగానికి పలుకులకు విద్యార్థులు కరతాలకు బండ్లు చేశారు. కార్యక్రమం అత్యంతం అలరించింది తదుపరి సెంట్రల్ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ప్రొఫెసర్ గౌరీ శంకర్ చేతుల మీదుగా పత్ర సమర్పతులకు జ్ఞాపక బహుకరించి సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ కూడా పాల్గొనటం విశేషం. తదుపరి డాక్టర్ బి హెచ్ వి రమాదేవి హ్యాపీ పట్నాయకులు మౌనశ్రీ మల్లిక్ ను తన సోదరులు సోమరాజు రాజ్యాలతో కలిసి వారి సంగీతంని మెచ్చుకొనడం జరిగింది. సాహిత్య సేవా రంగాలలో దూసుకుపోతున్న డాక్టర్ బి రమాదేవిని రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్. ఎన్ఎక్స్ఎక్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జివిఎస్ నాగేశ్వరరావు గోల్కొండ సాయి, బి.విమల,అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిరణ్ కుమార్లు అభినందించారు.

మదీనా మసీదులో

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం కోసం స్థానిక దానవాయిపేటలోని మదీనా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై అల్ సమీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మహమ్మద్ అబ్దుల్లా తదితర ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆశయాలు, ఆలోచనలు ఉన్న వ్యక్తులతో ఇటీవల ఈ మసీదుకు మంచి కమిటీ వేయడం జరిగిందన్నారు. సర్వమతసారం ఒక్కటేనని, మనుషులంతా సోదర బావంతో ఉండాన్నారు. రంజాన్ మాసం క్రమశిక్షణదాతృత్వం మరియు ఆధ్యాత్మిక చింతనకు ప్రతీక అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీల అభివృద్ధికి, వారి విద్యా ఉద్యోగ అవకాశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంజాన్ పండుగ ప్రజల మధ్య ప్రేమ... సోదరభావం... ఐక్యతను పెంపొందిస్తుందని ఆకాంక్షించారు. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇవ్వడంతో పాటు వారి మతపరమైన ఆచారాలకు గౌరవం ఇస్తూ ప్రార్థన మందిరాల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధికిసంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనివారి ఆర్థిక సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు. తన సోదరులైన ముస్లిం మైనారిటీలంతా ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నాననని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా నగరంలోని పలు మసీదులు, షాదీ ఖానాల అభివృద్ధికి తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్టు తెలిపారు. నగరంలోని మసీదులు, షాధి ఖానాలకు, ముస్లిం బరియల్కు ఇప్పటికే కమిటీలు నియమించినట్టు తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాల్లోనూ ముస్లింలతో కలిసి ముందుకు నడుస్తామని, వారికి అండగా ఉంటామన్నారు. మత సామరస్యాన్ని కాపాడటమే కాకుండా అన్ని విధాలుగా ముస్లిం మైనారిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముస్లింల అభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, అధిక సంఖ్యలో ముస్లింలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కళాశాల హాస్టల్‌ను

# విద్యాశాఖ స్వాధీనం చేసుకోవాలి

**– ఎస్ఎఫ్ఐ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్.కె.ఆర్ మహిళా కళాశాల హాస్టల్ ను ఎండోమెంట్ నుంచి కళాశాలకు స్వాధీనం చేయలని కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సోమవారం డి.ఆర్.ఓ, డిగ్రీ ఆర్.జె.డి లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై. భాస్కర్ మాట్లాడుతూ శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళ కళాశాల లోపల ఉన్నటువంటి స్టూడెంట్ మెనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిణి సమాజం దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని. దీన్ని తక్షణమే కళాశాల విద్యాశాఖకు అప్పగించాలని విద్యార్థులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఎస్.కె.ఆర్ మహిళ కళాశాల జీవో నెం.28 ద్వారా 2023 లో ప్రభుత్వ పరం అయ్యిందని అన్నారు. అయితే ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న కళాశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిని సమాజం దౌర్జన్యంగా 2025 నవంబర్ లో స్వాధీనం చేసుకుంది. దీంతో కళాశాల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని కళాశాల విద్యాశాఖకు అప్పగించాలని విద్యార్థులు అధికారులకు వినతి పత్రాలు, ఆందోళన చేయటంతో ఈ పోరాటాల ఫలితంగా ఫిబ్రవరి 25 న కళాశాల విద్యాశాఖ మండలి కమిషనర్ భరత్ గుప్తా కళాశాల లోపల ఉన్నటువంటి హాస్టల్ ని డిగ్రి ఆర్.జె.డి స్వాధీనం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు అని తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసి ఐదు రోజులు అవుతున్న సరే నేటికి హాస్టల్ ను కళాశాల విద్యాశాఖ స్వాధీనం చేసుకోలేదు. కావున తక్షణమే స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో డి.ఆర్.ఓ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. అనంతరం డిగ్రీ ఆర్.జె.డి ని కలిసి ఉత్తర్వులు ప్రకారం హాస్టల్ ని స్వాధీనం చేసుకోవాలని కోరామన్నారు. ఆర్.జె.డి పి.వి కృష్ణాజి సమాధానము ఇస్తూ 10 రోజుల్లో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. తక్షణమే విద్య శాఖ ఇచ్చినా ఉత్తర్వులు ప్రకారం కళాశాల లోపల ఉన్నటువంటి హాస్టల్ ను విద్య శాఖ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా కందుకూరి ఆశయాలకు తూట్లు పొడిచేలా ఎవరైనా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు కె. జ్యోతి, కార్తిక్, సౌమ్య, కనక, శివ బాలాజీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పోర్టల్లో

# కనిపించని విలీన మండల పాఠశాలలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మండలాలు ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం కావడంతో ఆంధ్రప్రదేశ్ పాఠశాలల వెబ్ సైట్ (పోర్టల్)లో విలీన మండలాల పాఠశాలలు, విద్యార్థుల పేర్లు కనిపించడం లేదని జిల్లా ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంక్షేమ సంఘం నాయకులు ఆవేదన చెందారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో ఈ మేరకు సంఘం తరపున సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గం కలిపారని ఆ నియోజకవర్గంలోని కపిలేశ్వరపురం, మండపేట, టవును, రూరల్, రాయవరం విలీనం అయ్యాయని తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్ 2009 ప్రకారం 2026 -27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఉచిత విద్య దరఖాస్తులు చేసుకోగా విలీన మండలాల ప్రైవేటు విద్యాసంస్థల ఆన్లైన్ లో విద్యార్థుల పేర్లు కనిపించడం లేదని నాయకులు తెలిపారు. ఆన్లైన్లో కనిపించక పోయినప్పటికీ మాన్యువల్ గా నైనా తమ పిల్లల దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, సీట్లు ఇప్పించాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రాజమండ్రి అర్బన్ పరిధిలో ఒక కిలోమీటర్ పరిధిలో పాఠశాలలు ఉన్నప్పటికీ అవి పోర్టల్ లో కనిపించడం లేదని ఈ రెండు సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు సత్తిబాబు, సుధీర్ విజ్ఞప్తి చేశారు.

కల్తీ పాల ఘటనపై


# హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలో జరిగిన కల్తీ పాల ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ప్రభుత్వం విచారణ జరిపించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ లో ఆయన ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. అ వినతి పత్రంలో పేర్కొన్న అంశాలు ఈ విధంగా ఉన్నాయి. కల్తీ పాల ఘటన లో ఐదుగురు చనిపోయారని, 15 మంది వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఈ ఘటనపై పార్టీ పరంగా విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటుందని, నేడు మార్కెట్లో ప్రతి వస్తువు కల్తీ అన్న విషయం ప్రజలందరికీ తెలిసిందేనని, పాలకులు నటిస్తున్నారన్నారు. ఆహార భద్రత, నిఘా శాఖ అధికారులు ఖాళీలు భర్తీ చేయకుండా, ఆధునిక యంత్ర పరికరాలు సమకూర్చకుండా, ముఖ్యమంత్రి, మంత్రులు సమీక్షలు చేయకుండా ఆహార పదార్థాల కల్తీ నియంత్రణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తిరుమల లడ్డు వ్యవహారంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. తిరుమల లడ్డు నాణ్యతను, కల్తీని కనుగొనడానికి విదేశాల నుంచి ఆధునిక యంత్ర పరికరాలు వస్తున్నట్లుగానే, రాష్ట్రంలోని ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా శాఖపరంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి , సిబ్బంది, అధికారుల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. సంఘటనలు జరిగినప్పుడే కాకుండా నిరంతరం ఆహార పదార్థాల విక్రయాల శాలలపైన తనిఖీలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులకు పెద్దన్నగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**– హర్షం వ్యక్తం చేసిన ఏఐ డిఆర్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇంద్రధనస్సులో భాగంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో మార్చి నెల (2026) ఒకటో తేదీ నుండి ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వెంటూరులో ఆయన మాట్లాడుతూ 40 శాతం , అంతకన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు సిటీ ఆర్డినరీ , మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు , ఎక్స్ప్రెస్ బస్సుల్లో కల్పించిన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , దివ్యాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి , బిజెపి అధ్యక్షుడు మాధవ్ లకు ధన్యవాదాలు తెలిపారు.



# రూ.194 కోట్లతో ఇంటింటికి గోదావరి నీటి సరఫరా ప్రాజెక్ట్

## కడియం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్లబుచ్చయ్య చౌదరి



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్ :** మూడు నియోజకవర్గాల్లో ఇంటింటికి గోదావరి నీటి సరఫరా చేసే ప్రాజెక్టు క్యాబినెట్లో ఆమోదానికి సిద్ధంగా ఉందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. సోమవారం కడియం మండల పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి సత్య ప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. అభివృద్ధిపై ఎటువంటి రాజీ పడబోనని పేర్కొన్నారు. కడియం వెదురుమూడి రహదారి విస్తరణ మొదలుకొని వేమగిరిలో అన్న క్యాంటీన్ కడియంలో రైతు బజార్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటుకు ప్రణాళికలు చేశామన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే వేమగిరి జంక్షన్ పై ఫ్లైఓవర్ నిర్మించేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు కూడా మొదలవుతాయి అన్నారు. రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అని ప్రవక్త అనుమతి రాగానే పనులన్నీ ప్రారంభమవుతాయని వెల్లడించారు. కడియంలో సబ్సిడీ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందని అలానే ఒక సబ్స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసామన్నారు. పుష్కరాల సందర్భంగా అన్ని ఘాట్ రోడ్లను విస్తరించే పనిలో ఉన్నామని తెలిపారు. అనంతరం పలు శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై నివేది నివేదికలు తీసుకున్న ఎమ్మెల్యే గోరంట్ల అధికారులు ప్రజా ప్రతినిధులు పని చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ఎమ్మెల్యే గోరంట్ల హామీ**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కడియం ప్రెస్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నిర్మాణానికి అవసరమైన మూడు సెంట్లు గాని నాలుగు సెంట్లు గాని స్థలం కేటాయిస్తామని పేర్కొన్నారు. తాసిల్దార్ సునీల్ కుమార్ కు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. సీనియర్ జర్నలిస్ట్ దూడల అర్జున్ పత్రికా సమావేశాలకు తగిన సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే గోరంట్లను కోరగా ఆయన పై విధంగా స్పందించారు. స్థలం కేటాయింపూపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గోరంట్లకు కడియం ప్రెస్ క్లబ్ తరఫున పాత్రికేయులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పంతం గణపతి, కలిదిండి విశాలాక్షి, ఎంపీడీవో రమేష్, ఎమ్మార్వో సునీల్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడిసిఎల్ అధికారులతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి సమీక్ష



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రిలో వేసవిలో లోవోల్టేజీ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఏపీఈపీడిసిఎల్ అధికారులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఆదిరెడ్డి వాసు ఏపీఈపీడిసిఎల్ అధికారులతో రానున్న వేసవి నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, లోవోల్టేజీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో 20 నెలల్లో 88 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇది ఆల్ టైమ్ రికార్డు అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉన్న మిగిలిన ప్రాంతాల్లో మరో 20 ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలకు ఏపీఈపీడిసిఎల్ అధికారులు అందుబాటులో ఉంటూ విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే 100 శాతం పరిష్కరిస్తారని తెలిపారు. లో వోల్టేజ్ సమస్యలు రాకుండా అవిరామ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు చేయాలని అధికారులకు సూచించారు. మార్చి చివరికి ఈ 20 ట్రాన్స్ఫార్మర్లు కూడా 100 శాతం ఆపరేషన్‌లోకి తీసుకురావాలన్నారు. ఈ సమీక్షలో ఏపీఈపీడిసిఎల్ అధికారులు నక్కపల్లి శామ్యూల్,తదితర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారతకు కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రాజెక్ట్

## 18 మందికి సహాయక ఉపకరణాల పంపిణీ : కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బొమ్మూరు కలెక్టరేట్‌లో సుమారు రూ.68 వేల విలువ గల 10 వినికిడి యంత్రాలు, 8 కృత్రిమ అవయవాలను 18 మంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం పంపిణీ చేశారు. ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ,సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రత్యేక పునరావాస ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ సహాయక పరికరాల పంపిణీ జరుగుతున్నదని పేర్కొన్నారు. కృత్రిమ కాళ్లు, కాలిపర్లు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు తదితర సహాయక పరికరాలను సదరం ధృవపత్రం కలిగిన దివ్యాంగులకు ఉచితంగా అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వారిని స్వావలంబులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. పలువురు లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కున్నారు. చదువుకున్న దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించి, వికాస పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సదరం ధృవపత్రం కలిగిన దివ్యాంగులు తమకు అవసరమైన కృత్రిమ ఉపకరణాలు లేదా పునరావాస సేవలు పొందడానికి లాలా చెరువులోని హౌసింగ్ బోర్డు ఎం.ఐ.జి– 203లో ఉన్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సంప్రదించాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఏ వై శ్రీనివాస్ సూచించారు. మరిన్ని వివరాలకు 9493421098 దూరవాణి సంఖ్యను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కేంద్రంలో దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు, వీల్‌చైర్లు, త్రిచక్ర వాహనాలు పంపిణీ చేయడంతో పాటు భౌతిక చికిత్స (ఫిజియోథెరపీ), మార్గదర్శక సలహాలు (కౌన్సిలింగ్), ప్రత్యేక విద్యా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్, ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ కార్యనిర్వాహక సంచాలకుడు ఎస్.పి. రెడ్డి, జూనియర్ సహాయకుడు ప్రకాశ్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, కంకర అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు

## గత రెండు రోజుల్లో 25 వాహనాలు సీజ్ - కేసులు నమోదు - జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్ రెడ్డి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో అక్రమంగా ఇసుక, కంకర మరియు ఇతర చిన్న తరహా ఖనిజాల రవాణాపై గనుల శాఖ ప్రత్యేక దృష్టి సారించిందనీ, అందులో భాగంగా ఫిబ్రవరి 28, మార్చి ఒకటవ తేదీలలో కడియం మండలం పరిధిలో, బొమ్మూరు నుండి వేమగిరి వెళ్లే హైవే మార్గమధ్యంలో పలు ప్రాంతాల్లో రూట్ చెక్ నిర్వహించినట్లు జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డి.ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు. తనిఖీలలో భాగంగా పంగిడి ప్రాంతం నుండి వస్తున్న 12 రోడ్ మెటల్ లారీలు, రంగంపేట నుండి వస్తున్న 8 గ్రావెల్ లారీలు, రాఘవాపురం నుండి వస్తున్న ఐదు ఆర్డినరీ ఎర్త్ రవాణా చేస్తున్న లారీలు గుర్తించబడినట్లు ఆయన తెలిపారు. వాహనాల డ్రైవర్లను మైనింగ్ బిల్లులు చూపించాలని కోరగా, సరైన పత్రాలు చూపలేలేదన్నారు. దీనితో మొత్తం 25 వాహనాలను స్వాధీనం చేసుకుని భద్రతా నిమిత్తం కడియం పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. మైనింగ్ బిల్లు లేకుండా చిన్న తరహా ఖనిజాలను రవాణా చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడం మాత్రమే కాకుండా ఏపీ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1996 ఉల్లంఘనకూ పాల్పడినట్లవుతుందని తెలిపారు. సంబంధిత వాహన యజమానులు, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఖనిజాలను త్రవ్వడం, తరలించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి డి. ఫణిభూషణ్ రెడ్డి, కార్యాలయ సాంకేతిక సిబ్బంది జి. విఘ్నేశ్వరుడు (అసిస్టెంట్ జియోలాజిస్ట్), డి. జ్యోతిర్మయి (అసిస్టెంట్ జియోలాజిస్ట్), రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనీషా, టెక్నికల్ అసిస్టెంట్ ఎ. శైలజ, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎస్. సాయి కృష, హోం గార్డులు తదితరులు పాల్గొన్నారు.

### మావుళ్ళమ్మ అమ్మవారి వెండి కిరీటానికి


# కంబాల 10 లక్షలు విరాళం

## అమ్మవారి అలయంలో కమిటీ సభ్యులకు చెక్‌లు అందజేత



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండల కేంద్రంలో మావుళ్ళమ్మ అమ్మవారి వెండి కిరీటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 10 లక్షలు రూపాయలు భారీ విరాళాన్ని సోమవారం అందించారు. సీతానగరం గ్రామంలో మావుళ్ళమ్మ అమ్మవారి జాతర 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, ఈ ఏడాది జరిగే జాతర సందర్భంగా అమ్మవారికి వెండి కిరీటం చేయించాలని, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గత నెలలో కంబాల శ్రీనివాసరావుని కలిసి కోరారు. దీనిపై స్పందించిన ఆయన వెండి కిరీటానికి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం సీతానగరం గ్రామాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. తొలిత సాయిబాబా వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం మావుళ్ళమ్మ ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి, ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారి మూడు న్నర కిలోల వెండి కిరీటానికి గాను 2.50 లక్షలు చొప్పున నాలుగు చెక్కులు, పది లక్షలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులు, గ్రామ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం, పేద సంక్షేమానికి ఇప్పటివరకు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. సీతానగరం మండలంలో మహిళలందరికీ పట్టు చీరలను అందిస్తానని తెలిపారు. ఈ నెల ఆరో తేదీన వేలం పేటలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తానని, అనంతరం 14 తేదీన సీతానగరంలో మావుళ్ళమ్మ జాతర సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు రాపాక వెంకటలక్ష్మి, ఆళ్ల శివ నాగరాజు, మోర్చ జనరల్ సెక్రెటరీ పోసియ్య, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెరుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలయోగి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు వలవల రాజా, పెందుర్తి దేవదాసు, పెందుర్తి అచ్చయ్య, సత్యం, అచ్చారావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కరిబండి వెంకటేశ్వరరావు, నాగ రమేష్, పసల గణేష్, తాటికొండ సురేష్, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, పలువురు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారిని దర్శించిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం కాటవరం గ్రామంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు బత్తుల వెంకటలక్ష్మిని శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరివెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేన్సర్ బాధితునికి ఆర్థిక సాయం అందించిన పెందుర్తి అభిరామ్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండపూడి గ్రామానికి చెందిన దెందుకూరి రామకృష్ణ రాజు కేబుల్ నాని క్యాన్సర్ కారణంతో చికిత్స పొందుతున్నాడన్న విషయం తెలుసుకుని రాజానగరం నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ తక్షణమే స్పందించి బాధితుడు నివాసానికి వెళ్లి పెందుర్తి సేవాసమితి తరపున రూ 30000/- లు, ఆర్థిక సహాయాన్ని వారి తల్లికి అందచేశారు. కష్టకాలంలో భరోసానిచ్చిన అభిరామ్ ఉదారతపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది.

# పోస్ట్ ఆఫీస్‌లో ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగించుకోండి

## పోస్ట్ మాస్టర్ ఎంవి సుబ్బారెడ్డి




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజల సౌకర్యార్థం ఆధార్ అనుసంధాన సేవలు కోసం మండపేట పోస్ట్ ఆఫీస్‌లో ప్రత్యేక ఆధార్ కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పోస్టుమాస్టర్ ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ నవీకరణ, ఆధార్ కు చరవాణి మార్పు, బాలా ఆధార్ , ఆధార్లో అడ్రస్ మార్పు పుట్టిన తేదీ మార్పులు తదితర సేవలకై ఈ కేంద్రాన్ని సద్వినియోగపరుచుకోవాలనిఆయన పేర్కొన్నారు. 5 సంవత్సరాలు దాటిన బాలబాలికలకు ఆధార్ నవీకరణ కి ఎటువంటి రుసుము లేదని పేర్కొన్నారు. ఆధార్ నవీకరణ కు రూ 125 లు, డెమోగ్రాఫిక్ అప్డేట్ కి 75/- రూపాయలు చెల్లించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

# పెన్షనర్లచే డాక్టర్ రమేష్‌కు సత్కారం



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ధవళేశ్వరం డ్రీమ్స్ స్కూల్స్ అధినేత అంగర రమేష్ కు ఇటీవల అమెరికా కు చెందిన సంస్థ అంగర రమేష్‌కు ది అమెరికన్ యూనివర్సిటీ యుఎస్ఏ నుండి ప్రతిష్టాత్మక డాక్టర్ పురస్కారంతో అభినందించారు, ఈ సందర్భంగా ధవళేశ్వరం పెన్షనర్స్ అసోసియేషన్ (ఏపి ఎస్ జి ఆర్ ఈ ఏ) రమేష్ ను పూమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు, అద్యక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ విద్యావ్యవస్తలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, ధవళేశ్వరం పరిసర ప్రాంతాల పేద విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన, ఉత్తమ విద్య అందించాలనే తమ కోర్కెలను తీర్చుతున్న డ్రీమ్స్ స్కూల్ అని ఆ సంస్థను జిల్లాలో, రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తున్న రమేష్ కు డాక్టర్ పురస్కారం పొందడం అభినందనీయం అన్నారు, ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వర శర్మ మాట్లాడుతూ సాధారణ విద్యాసంస్థ స్తాపించిన వ్యక్తి ప్రపంచానికే మణిహారంగా ఉన్న అమెరికా వారి నుండి డాక్టర్ పురస్కారం పొందడం ధవళేశ్వరం కే దక్కిన అనుభూతి కలిగిందన్నారు, కోశాదికారి ఉర్రింకల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఏభై ఏళ్ళుగా మన గ్రామంలో ఎన్నో ప్రైవేటు పాఠశాలలు స్తాపించబడ్డాయి, కానీ విద్యార్థుల అంతరంగాన్ని గ్రహించి వారి అభీష్టం మేరకు అధునాతన విద్యావిధానం అవలంబించడం మూలంగానే డ్రీమ్స్ దశాబ్దం దాటినా చెక్కు చెదరకుండా నిలదొక్కుకుందని కొనియాడారు, అసోసియేట్ ప్రెసిడెంట్ తోరం కేశవరావు,ప్రొఫెసర్ ఐ. వి. సుబ్బారావు, బండారు రవీంద్ర, వెంపరాల వెంకటేశ్వర్లు,రిటైర్డ్ ఈ ఈ కె.వెంకటేశ్వర్లు రమేష్ ఔన్నత్యాన్ని కొనియాడారు, ఈకార్యక్రమంలో సమర్తకుర్తి రాంబాబు,శ్రీరంగం వెంకటేశ్వర్లు,డి. రంగారావు, సమర్తకుర్తి సుబ్బారావు, కురుముద్దాలి రామారావు,అంజూరి సూర్యారావు, కొండా సూర్యనారాయణ,అరవ సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# పెద్ది ప్రీ రిలీజ్ విధ్వంసం..

## నాన్-థియేట్రికల్‌లో రామ్ చరణ్ సునామీ..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పెద్ది'. ఉప్పెన సంచలనం తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తోన్న రెండో సినిమా ఇది. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీగా హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన చికిరి సాంగ్ యూట్యూబ్ లో సంచలనం సృష్టించింది. ఇక ఇప్పుడు రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఒక స్టార్ హీరో అసలైన స్టామినా ఏంటనేది ఒక ఫ్లాప్ వచ్చిన తర్వాతే స్పష్టంగా బయటపడుతుంది. గేమ్ ఛేంజర్ లాంటి అనూహ్యమైన ఫలితం తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మార్కెట్ ఎలా ఉండబోతోందా అని లెక్కలు వేసుకున్న ట్రేడ్ పండితుల మైండ్ బ్లాక్ చేస్తోంది ఆయన తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ చూస్తుంటే ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. ఏప్రిల్ 30న సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా.. రిలీజ్‌కు ముందే నాన్-థియేట్రికల్ మార్కెట్‌లో రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అసలు థియేటర్లలో ఇంకా ఒక్క టికెట్ కూడా తెగకముందే ఈ రేంజ్ బిజినెస్ జరుగుతుందంటే.. బాక్సాఫీస్ దగ్గర రామ్ చరణ్ బ్రాండ్ వాల్యూ ఏంటో, గ్లోబల్ స్టార్ ఇమేజ్ పవర్ ఏంటో ట్రేడ్ వర్గాలకు అర్థమైపోతోంది. ప్రీ రిలీజ్ పరంగా రికార్డులు తిరగరాస్తూ ట్రేడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది పెద్ది ఇప్పుడు. ముఖ్యంగా ఓటీటీ రైట్స్ పరంగా ఈ చిత్రం టాప్ లేపేస్తుంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ దిగ్గజ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకున్నట్లు సమాచారం. అన్ని భాషలకు కలిపి ఏకంగా రూ. 115 కోట్ల నుంచి రూ. 130 కోట్ల మేర నెట్‌ఫ్లిక్స్ డీల్ క్లోజ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పాన్ ఇండియా వైడ్‌గా చరణ్‌కు ఉన్న రీచ్, ముఖ్యంగా నార్త్ మార్కెట్‌లో ఆయనకున్న క్రేజ్ వల్లే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ఈ స్థాయిలో పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చాయి. ఒక రకంగా చెప్పాలంటే కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే నిర్మాతలకు చాలా వరకు బడ్జెట్ రికవరీ అయిపోయినట్లే లెక్క. ఇక టెలివిజన్ శాటిలైట్, ఆడియో హక్కుల విషయానికొస్తే.. ఇక్కడ కూడా చరణ్ తన మార్క్ చూపిస్తున్నాడు. 'పెద్ది' ఆల్ లాంగ్వేజెస్ శాటిలైట్ రైట్స్ సుమారు రూ. 50 కోట్ల నుంచి రూ. 70 కోట్ల మధ్య అమ్ముడుపోయే అవకాశం ఉందని ట్రేడ్ పండితుల అంచనా. ఇందులో కేవలం తెలుగు వెర్షన్ శాటిలైట్ హక్కులే రూ. 35 నుంచి 40 కోట్ల రేంజ్‌లో పలుకుతుండగా.. హిందీ, ఇతర భాషల హక్కుల ద్వారా మరో రూ. 20 నుంచి 30 కోట్లు వచ్చే ఛాన్స్ ఉంది. మరోవైపు మ్యూజిక్ రైట్స్‌ను కూడా ప్రముఖ ఆడియో సంస్థ టీ-సిరీస్ ఏకంగా రూ. 35 కోట్లు వెచ్చించి సొంతం చేసుకోవడం గమనార్హం. ఆడియో పరంగా ఈ రేంజ్ ఫిగర్ రావడం ట్రేడ్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటికే విడుదలైన చికిరీ చికిరీ పాట రప్ఫాడిస్తుంది.. ఏఆర్ రెహ్మాన్ బ్రాండ్ వ్యాల్యూ కూడా మ్యూజిక్ రైట్స్‌కు హెల్ప్ అవుతుంది. ఇండియాలోనే కాదు ఓవర్సీస్‌లోనూ 'పెద్ది' క్రేజ్ మామూలుగా లేదు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఏర్పడిన ఫాలోయింగ్ దృష్ట్యా.. ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్ సునాయాసంగా రూ. 40 కోట్లకు పైగానే అమ్ముడుపోయాయని తెలుస్తుంది. ఇవన్నీ కలుపుకుంటే.. ఓటీటీ, శాటిలైట్, ఆడియో, ఓవర్సీస్ రూపంలో 'పెద్ది' నాన్-థియేట్రికల్ బిజినెస్ అప్పుడే రూ. 275 కోట్లను ఈజీగా దాటేసింది. అంటే థియేట్రికల్ రిలీజ్‌కు ముందే.. ఏ మాత్రం రిస్క్ లేకుండా నిర్మాతలు సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయారన్నమాట. చరణ్ బ్రాండ్ మాత్రమే ఈ స్థాయి ప్రీ-రిలీజ్ బిజినెస్‌ను ఏకపక్షంగా డ్రైవ్ చేస్తుందని ఇండస్ట్రీ అనలిస్టులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. బుచ్చిబాబు సాన ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. మొత్తంగా చూసుకుంటే ఒక ఫ్లాప్ ఎఫెక్ట్ తన బిజినెస్ పై ఏమాత్రం పడకుండా మెగా వారసుడు పర్ఫెక్ట్‌గా రప్ఫాడిస్తున్నాడు. ముందు సినిమా ఫలితం ఎలా ఉన్నా, అది చరణ్ బాక్సాఫీస్ పుల్‌ను ఇసుమంత కూడా డ్యామేజ్ చేయలేకపోయిందని 'పెద్ది' లెక్కలు నిరూపిస్తున్నాయి. ఏప్రిల్ 30న బరిలో దిగుతున్న ఈ చిత్రం, కేవలం నాన్-థియేట్రికల్‌గానే కాదు, థియేట్రికల్ బిజినెస్‌లోనూ భారీ సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. చూడాలిక.. ఏం జరగబోతుందో..?



# అందుకే సినిమాలు చేయడం లేదు..

ఒకప్పుడు దక్షిణాది సినీరంగంలో తనదైన ముద్ర వేసింది హీరోయిన్ స్నేహ. తక్కువ సమయంలోనే ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో మెప్పించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంది. గ్లామర్ షోకు దూరంగా పద్ధతిగా కనిపిస్తూనే ఫ్యామిలీ ప్రేక్షకులకు దగ్గరైంది ఈ అమ్మడు. హీరోయిన్ స్నేహ.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఒకప్పుడు సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే పద్ధతిగా కనిపిస్తూ ఫ్యామిలీ అడియన్స్ హృదయాలు దోచుకుంది. స్నేహ.. షార్జాలో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్లిన ఓ మలయాళీ ప్రొడ్యూసర్ స్నేహను చూసి సినిమాల్లో నటిస్తావా అని అడిగారు. అందుకు తన తల్లిదండ్రులు సైతం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. 2000లో ఇంగానే ఓరు నీలపక్షి సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత తరుణ్ హీరోగా వచ్చిన ప్రియమైన నీకు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన స్నేహ.. ఆ తర్వాత ఏవండోయ్ శ్రీవారు, మహారథి, మధుమాసం, నీ సుఖమే నే కోరుకున్న, సంక్రాంతి, శ్రీరామదాసు వంటి చిత్రాల్లో నటించారు. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తమిళ హీరో ప్రసన్నతో ప్రేమలో పడిన స్నేహ.. 2012లో రెండు కుటుంబాల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. వీరికి బాబు, పాప ఉన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న ఆమె.. ఆ తర్వాత రీఎంట్రీ ఇచ్చింది. స్టార్ హీరోల సినిమాల్లో కీలకపాత్రలు పోషించింది. ఇప్పుడు మరోసారి సినిమాలకు దూరంగా ఉంటుంది. ఇందుకు గల కారణాలను ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. నటిగా సినిమాలతో బిజీగా ఉన్న సమయంలోనే తనకు చిన్న ప్రమాదం జరిగిందని.. దీంతో కనీసం 8 నెలలు విశ్రాంతి తీసుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం తాను బిజినెస్ రంగంలో దృష్టి పెట్టినట్లు చెప్పుకొచ్చింది.

క్రీడా వాయిస్

# వరుస డకౌట్లు.. సింగిల్ డిజిట్ స్కోర్లు..


## అభిషేక్ శర్మ ఫామ్‌పై అనిల్ కుంబ్లే ఆందోళన




టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. సెమీఫైనల్ బెర్తులు ఖరారైన వేళ టీమిండియాలో ఒకే ఒక్కడి ఫామ్ ఇప్పుడు సెలక్టర్లకు, అభిమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అతడే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. ఐపీఎల్‌లో పరుగుల వరద పారించి, సిక్సర్ల కింగ్‌గా పేరు తెచ్చుకున్న ఈ కుర్రాడు.. మెగా టోర్నీలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన చావోరేవో తేల్చుకోవాల్సిన సూపర్ 8 మ్యాచ్‌లో కూడా అభిషేక్ చేతులెత్తేశాడు. 11 బంతుల్లో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరడం గిల్ సేనలో చర్చకు దారితీసింది. అభిషేక్ శర్మకు ఈ టోర్నీ ఒక పీడకలలా మారింది. గ్రూప్ స్టేజీలో ఆడిన మూడు మ్యాచుల్లో వరుసగా మూడు సార్లు డకౌట్ (0, 0, 0) అయి చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. కేవలం జింబాబ్వేపై ఒక హాఫ్ సెంచరీ మినహా, మిగిలిన ఆరు మ్యాచుల్లో కలిపి అతడు చేసింది కేవలం 80 పరుగులు మాత్రమే. ఈ గణాంకాలు చూస్తుంటే ఒక ఓపెనర్‌గా అతడు ఏ స్థాయిలో విఫలమయ్యాడో అర్థం చేసుకోవచ్చు. మార్చి 5న ముంబైలో ఇంగ్లాండ్‌తో జరిగే సెమీఫైనల్ ముందే అభిషేక్ ఫామ్ లేమి భారత్‌ను టెన్షన్ పెడుతోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ దిగ్గజం అనిల్ కుంబ్లే స్పందిస్తూ.. అభిషేక్‌లో కాన్ఫిడెన్స్ పూర్తిగా దెబ్బతిందని అభిప్రాయపడ్డారు. "అభిషేక్ శర్మ బ్యాటింగ్ చూస్తుంటే అతడిలో ఆత్మవిశ్వాసం లోపించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను ఎదుర్కోవడం భారత్‌కు సవాలే. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్పిన్నర్ విల్ జాక్స్ పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తాడు, అతడిని ఎదుర్కోవడం అభిషేక్‌కు కష్టంగా మారవచ్చు. అయితే ఫామ్‌లో లేడనే కారణంతో సెమీస్ వంటి పెద్ద మ్యాచ్‌లో అతడిని పక్కన పెట్టడం సరికాదు" అని కుంబ్లే సూచించారు. మరోవైపు, సౌతాఫ్రికా మాజీ సారథి ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "వెస్టిండీస్‌పై భారత్ గెలిచింది కాబట్టి అభిషేక్ శర్మ బతికిపోయాడు. ఒకవేళ ఆ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయి ఉంటే, విమర్శకులందరూ అభిషేక్ వైఫల్యాన్నే ఎత్తి చూపేవారు. జట్టు గెలుస్తున్నప్పుడు లోపాలు కనిపించవు. ఆ గెలుపే అతడికి ఇప్పుడు రక్షణ కవచంలా పనిచేస్తోంది. సెమీఫైనల్లో అయినా అతడు తన సహజ సిద్ధమైన ఆట ఆడతాడని కోరుకుంటున్నాను" అని డుప్లెసిస్ పేర్కొన్నారు.

# అభిషేక్ త్వరగా అవుటవ్వడమే మంచిదైంది.. మాజీ కోచ్ సంచలన వ్యాఖ్యలు

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది. జింబాబ్వేపై మెరుపు హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన సూపర్ 8 పోరులో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌లోనే కాదు, ఫీల్డింగ్‌లో కూడా అభిషేక్ రెండు ఈజీ క్యాచ్‌లను చేజార్చి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. అయితే అతడి వైఫల్యంపై టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిషేక్ శర్మ త్వరగా అవుట్ అవ్వడం టీమిండియాకే మేలు చేసిందని నాయర్ అనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.సాధారణంగా ఏ కోచ్ అయినా తన ఆటగాడు అవుట్ అయితే బాధపడతాడు, కానీ నాయర్ మాత్రం అభిషేక్ శర్మ అవుట్ అవ్వడాన్ని సానుకూల కోణంలో చూశారు. టీ20 క్రికెట్ అనేది కేవలం ఎక్కువ పరుగులు చేయడం మాత్రమే కాదు, తక్కువ బంతుల్లో ఎక్కువ ఇంపాక్ట్ చూపించడం అని ఆయన అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 11 బంతులు ఆడి కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు క్లీన్ హిట్టింగ్ చేయలేక స్ట్రగుల్ అవుతున్నట్లు కనిపించింది. ఒకవేళ అభిషేక్ అలాగే క్రీజులో ఉండి మరిన్ని బంతులు వృధా చేసి ఉంటే, రన్ రేట్ తగ్గిపోయేదని నాయర్ పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు లేదా బంతిని సరిగ్గా టైమ్ చేయలేనప్పుడు, త్వరగా అవుట్ అయిపోవడమే మంచిదని, దీనివల్ల తర్వాతి వచ్చే బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన వివరించారు. అభిషేక్ నాయర్ తన వాదనను సమర్థిస్తూ షాయ్ హోప్ ఉదాహరణను కూడా ప్రస్తావించారు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ పవర్‌ప్లే అంతా ఆడి ఆ తర్వాత అవుట్ అయ్యాడని, అది ఆ జట్టుకు నష్టం కలిగించిందని గుర్తు చేశారు. అదే రీతిలో అభిషేక్ శర్మ కూడా 9 బంతుల్లో 9 పరుగులు చేస్తున్నప్పుడు మరింత సమయం తీసుకోవాలని చూడకుండా, షాట్లు ఆడబోయి అవుట్ అవ్వడం సరైన నిర్ణయమేనని నాయర్ అన్నారు. దీనివల్ల సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లకు ఇన్నింగ్స్ నిర్మించడానికి తగినంత సమయం లభించిందని ఆయన విశ్లేషించారు. టీమిండియా గెలవాలంటే రన్ రేట్ పడిపోకుండా చూసుకోవడం ముఖ్యం కాబట్టి, అభిషేక్ శర్మ తన వికెట్ త్యాగం చేయడం జట్టుకే లాభం చేకూర్చిందని ఆయన చమత్కరించారు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ విఫలమైనప్పటికీ, టీమిండియాను సంజు శాంసన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. 196 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు కేవలం 50 బంతుల్లోనే 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడికి తోడుగా తిలక్ వర్మ 27 పరుగుల కీలక సహకారం అందించగా, చివర్లో శివమ్ దూబే మెరుపులు మెరిపించాడు. ఒకవేళ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎక్కువ బంతులు ఆడి స్లోగా పరుగులు చేసి ఉంటే, లక్ష్యం మరింత కష్టమయ్యేదని అభిమానులు కూడా ఇప్పుడు నాయర్ మాటలతో ఏకీభవిస్తున్నారు. అయితే సెమీఫైనల్ వంటి పెద్ద మ్యాచుల్లో అభిషేక్ శర్మ తన సహజసిద్ధమైన దూకుడును ప్రదర్శించి, కనీసం పవర్‌ప్లేలో మెరుపులు మెరిపించాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. ముఖ్యంగా అభిషేక్ శర్మ ఫీల్డింగ్ లోపాలు జట్టుకు ఆందోళన కలిగిస్తున్నాయి. వెస్టిండీస్ ఇన్నింగ్స్ సమయంలో రెండు లాలీపాప్ వంటి క్యాచ్‌లను జారవిడచడం చూస్తుంటే, అతడు మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు కనిపిస్తోంది.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com